RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 246 శనివారం 05 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవి ధ్వంసం !



2లో

- విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆవేదన
- వన్యప్రాణుల దారుణ హత్యపై సుప్రీంకోర్టుదృష్టి సారించాలని విజ్ఞప్తి
- ఈ రక్తపు మరకలు రాహుల్ గాంధీ చేతికి అంటాయని వ్యాఖ్య
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్..

# చర్యలకు రంగం సిద్ధం..

- కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ వ్యాఖ్యలు తీవ్ర దుమారం
- తాము అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మిన భూములను వెనక్కి తీసుకుంటామని,
- ప్రభుత్వ భూములు ఎవ్వరూ కొనొద్దంటూ బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్



2లో

## వక్ఫ్ బిల్లు ఆమోదం చరిత్రాత్మక మలుపు




2లో

- బిల్లుపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ సవాల్ !
- కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలోపారదర్శకత, జవాబు దారీతనం లోపించింది
- పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టులో సవాల్

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన


2లో





## ప్రతి నియోజకవర్గంలో

# 100 పడకల ఆస్పత్రి





- అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ
- అవసరాన్ని బట్టి పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో వర్చువల్ వైద్యసేవలు అందించాలన్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో కొత్తగా 13 డీ-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటుకు ఆదేశం వైద్యారోగ్యశాఖపై సీఎం సమీక్ష

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితిగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.గేట్స్ ఫౌండేషన్ సహకారంతో: పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలో వైద్యసేవల్ని విస్తృత పరచాలని చెప్పారు.

- వివరాలు 2 లో

## తమిళనాడు బీజేపీ చీఫ్ రేసుకు

# అన్నామలై దూరం..!

- మా పార్టీలో నేతలు నాయకత్వం కోసం పోటీ పడరు
- తమిళనాడు బీజేపీ చీఫ్ కె. అన్నామలై సంచలన వ్యాఖ్యలు
- మేమంతా ఏకగ్రీవంగా అధ్యక్షుడ్ని ఎన్నుకుంటాం. కానీ, నేను కూడా ఈ రేసులో లేను



2లో

## ప్రజలను

# గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా



2లో

- 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో పేదలకు ఇళ్ల పట్టాలు
- సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరికి నేను ప్రత్యేకంగా ఇచ్చిన ఒక్కో హామీని నెరవేర్చే పనిలో ఉన్నా
- మంత్రి నారా లోకేశ్

## మొదటిపేజీ తరువాయి

# రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని ధ్వంసం



కంచ గచ్చిబౌలిలోని చిట్టడవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత నిర్దయగా ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దీనివల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ అడవులను ధ్వంసం చేయడంతో ఓ జింక ప్రాణాలు కోల్పోయిందని, ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికి అంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో హెచ్‌సీయూ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు ఒక జింక వచ్చిందని తెలిపారు. జింకను చూడగానే కుక్కలు మొరుగుతూ దానిపై విచక్షణారహితంగా దాడి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడటంతో హెచ్‌సీయూ విద్యార్థులు, సిబ్బంది వెటర్నరీ ఆసుపత్రికి తరలించారని, కానీ అది మృతి చెందిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయని, వాటిని పట్టణవాసులు ఆదరించి నీళ్లు అందిస్తున్నారని ఆయన చెప్పారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

# ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా



మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం దాదాపు 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు."మంగళగిరిలో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించారు. మీకోసం అహర్నిశలు కృషి చేస్తున్నా. సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరికి నేను ప్రత్యేకంగా ఇచ్చిన ఒక్కో హామీని నెరవేర్చే పనిలో ఉన్నాను. ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తాం. సరిగ్గా ఏడాదికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తాం. 'ఎన్టీఆర్ సంజీవని' పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినిక్‌లు ఏర్పాటు చేశాం. దుగ్గిరాలలోనూ మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సలతో పాటు మందులు అందిస్తున్నాం. నీటి సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నాం. నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేశాం" అని మంత్రి లోకేశ్ వివరించారు.ద

# ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

| Constituency | AMC | Name of the Chairman | Party |
|---|---|---|---|
| Tuni | Tuni | Ankamreddy Satya Venkata Suryanarayana (Ramesh) | TDP |
| Raptadu | Raptadu | B.Sudhakar Chowdary | TDP |
| Prathipad | Prathipad | Baddi Mani | TDP |
| Pedana | Pedana | Bhimuni Anantalakshmi | JSP |
| Gudivada | Gudivada | Chatragadda Ravi Kumar | TDP |
| Nagari | Puttur | D.S.Ganesh | TDP |
| Darsi | Darsi | Daram Nagaveni | TDP |
| Payakaraopet (SC) | Payakaraopeta | Devara Satyanarayana | TDP |
| Gannavaram | Gannavaram | Garikapati Siva Shankar | JSP |
| Vemuru (SC) | Vemuru | Gottipati Jaya Venkata Purna Kumari | TDP |
| Parchur | Parchur | Gunji Venkatrao | TDP |
| Vinukonda | Ipur | Jarapala Ramulu Bai | TDP |
| Undi | Undi | Juttuga Nagaraju | JSP |
| Vizianagaram | Vizianagaram | Karrothu Venkata Narsingarao | TDP |
| Palacole | Palakole | Kodi Vijaya Bhaskar | TDP |
| Kothapeta | Alamuru | Kothapalli Venkatalakshmi | JSP |
| Chirala | Chirala | Kowtharapu Janardhana Rao | TDP |
| Bhimili | Bheemunipatnam | Kurimina Rama Swamy Naidu | JSP |
| Santhanuthalapadu (SC) | Maddipadu | Mannam Rajeswari | TDP |
| Repalle | Repalle | Mathi Anuradha | TDP |
| Vinukonda | Vinukonda | Meesala Murali Krishna | TDP |
| Narasaraopet | Rompicherla | Mondithoka Rani | TDP |
| Peddapuram | Peddapuram | Nune Manga Lakshmi | TDP |
| Repalle | Kuchinapudi | Ogiboyina Venkateswara Rao | TDP |
| Gajapathinagaram | Gajapathinagaram | P.V.V.Gopal Raju | TDP |
| Narasannapeta | Narasannapeta | Pagoti Uma Maheswari | TDP |
| Rajam | Rajam | Pogiri Krishnaveni | JSP |
| Giddalur | Cumbum | Punuru Bhupal Reddy | TDP |
| Jammalamadugu | Yerraguntla | Ramireddypalli Nagaraju | BJP |
| Tiruvuru (SC) | Tiruvuru | Regalla Lakshmi Anitha | TDP |
| Kamalapuram | Kamalapuram | Sirigireddy Raghavareddy | TDP |
| Narasannapeta | Jalumuru | Tarra Balaram | TDP |
| Addanki | Santamaguluru | Telaprolu Ramesh | TDP |
| Rayadurgam | Rayadurg | Undala Hanumantha Reddy | TDP |
| Mangalagiri | Duggirala | Unnam Jhansi Rani | TDP |
| Nandikotkur (SC) | Nandikotkur | Veeram Prasada Reddy | TDP |
| Gopalapuram (SC) | Gopalapuram | Yaddanapudi Brahma Raju | TDP |
| Kanigiri | Kanigiri | Yarava Ramadevi | TDP |

రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల పంపకం కొనసాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, ఈరోజు మరో 38 కమిటీలకు ప్రభుత్వం నియామకాలు చేసింది. ఇందులో 31 టీడీపీకి, 6 జనసేనకు, ఒకటి బీజేపీకి దక్కింది. త్వరలోనే మిగతా కమిటీలకు ఛైర్మన్లను ప్రకటిస్తామని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 218 మార్కెట్ కమిటీలు ఉన్నాయి.

# ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి




మొదటిపేజీ తరువాయి

అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు.పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుందన్నారు దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయనీ అధికారులు తెలిపారు.

# వక్ఫ్ బిల్లు ఆమోదం చరిత్రాత్మక మలుపు



మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని కాంగ్రెస్ తెలిపింది. రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూనే ఉంటామని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు."కాంగ్రెస్ అతి త్వరలో సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తుంది. సీఏఏ, ఆర్టీఐ, ప్రార్థనా స్థలాల చట్టం, ఎన్నికల నియమాలపై చేసిన సవరణలను గతంలో సుప్రీంకోర్టులో సవాల్ చేశాం. వాటిపై విచారణ జరుగుతోంది" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**వక్ఫ్ బిల్లు ఆమోదంపై స్పందించిన మోదీ**

మరోవైపు, పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై ప్రధాని మోదీ స్పందించారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని అన్నారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని వెల్లడించారు.

**'ఇదొక చారిత్రక మలుపు'**

వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడాన్ని చరిత్రాత్మక మలుపుగా మోదీ అభివర్ణించారు. సామాజిక-ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టమని కొనియాడారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు."గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించింది. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడం వల్ల వారి హక్కులకు భద్రత లభించినట్లు అయ్యింది. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దాం" అని మోదీ వ్యాఖ్యానించారు.

**హర్షం వ్యక్తం చేసిన అమిత్ షా**

మరోవైపు, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. "ఈ రోజు ఒక చారిత్రకమైన రోజు. పార్లమెంటు వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం పొందింది. దీంతో కొన్నేళ్లుగా జరుగుతున్న అన్యాయం, అవినీతికి ముగింపు పడింది. న్యాయం, సమానత్వ యుగానికి నాంది పడింది. ఈ బిల్లు ద్వారా వక్ఫ్ బోర్డులు, ఆస్తులు మరింత జవాబుదారీగా, పారదర్శకంగా, న్యాయంగా మారనున్నాయి. ఇది నిస్సందేహంగా పేద ముస్లింలు, మహిళలు, వారి పిల్లలకు ప్రయోజనం చేకూరుస్తుంది. కోట్లాది మందికి న్యాయం అందించే ఈ ముఖ్యమైన బిల్లును తీసుకొచ్చిన ప్రధాని మోదీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజుకు అభినందనలు" అని అమిత్ షా ఎక్స్ లో పోస్ట్ చేశారు.

**ముస్లింలకు అండగా ఉంటామన్న మాయావతి**

పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించడాన్ని బీఎస్పీ అధినేత్రి మాయావతి వ్యతిరేకించారు. ప్రభుత్వం చట్టాన్ని దుర్వినియోగం చేస్తే బీఎస్పీ ముస్లిం సమాజానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు."విచారకరమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వం వక్ఫ్ బిల్లును చాలా తొందరగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదించింది. ఇది సముచితం కాదు. ఈ బిల్లును ప్రజలకు అర్థం చేసుకోవడానికి, వారి సందేహాలను నివృత్తికి అదనపు సమయం ఇచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఉండాల్సింది" అని మాయావతి పేర్కొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్.. చర్యలకు రంగం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి



కంచ గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. తాము అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మిన భూములను వెనక్కి తీసుకుంటామని కేటీఆర్ అనడంపై సీరియస్ అయ్యింది.తెలంగాణ ప్రభుత్వ భూములు ఎవ్వరూ కొనొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్ అయ్యింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన భూములను తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ మేరకు గత బీఆర్ఎస్ సర్కార్?లో అమ్మిన ప్రభుత్వ భూముల వివరాలను ఆరా తీస్తోంది. ఎన్ని ఎకరాలను అమ్మారు?, ఎంత నగదు సేకరించారనే లెక్కలు తీస్తోంది. ఆ భూముల్లో నరికిన చెట్లు, నిబంధనల ఉల్లంఘన వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం వద్ద భూములు కొనుగోలు చేసిన వారికి నోటీసులు సైతం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు టైటిల్ ఇచ్చే విషయంపైనా పునరాలోచనలో పడినట్లు సమాచారం. అలాగే ఆ భూముల్లో ఎకో పార్క్, వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసే యోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. వన్యప్రాణులున్న భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పర్యావరణవేత్తలు, విద్యార్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఫోర్త్ సిటీకి తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతరం ఆ ప్రదేశంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, ఎకో పార్క్ నిర్మాణం దిశగా ప్రభుత్వవర్గాలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# తమిళనాడు బీజేపీ చీఫ్ రేసుకు అన్నామలై దూరం..!



మొదటిపేజీ తరువాయి

"మా పార్టీలో నేతలు నాయకత్వం కోసం పోటీ పడరు" అని తమిళనాడు బీజేపీ చీఫ్ కె. అన్నామలై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష రేసులో లేనన్నారు.కోయంబత్తూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " బీజేపీలో నాయకత్వం కోసం నేతలు పోటీ పడరు. మేమంతా ఏకగ్రీవంగా అధ్యక్షుడ్ని ఎన్నుకుంటాం. కానీ, నేను కూడా ఈ రేసులో లేను" అని అన్నారు. పార్టీకి ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పార్టీ ప్రగతి కోసం ఎంతో మంది తమ ప్రాణాలర్పించారని అన్నారు. ఎప్పటికీ పార్టీ బాగుండాలని పరితపించే వ్యక్తిని తానని చెప్పుకొచ్చారు. తదుపరి అధ్యక్షుడు ఎవరనే రాజకీయ ఊహాగానాలపైనా ఆయన స్పందించలేదు. ఇతర పార్టీల మాదిరిగా బీజేపీలో అధ్యక్ష పదవి కోసం 50 మంది నేతలు నామినేషన్లు దాఖలు చేసే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు.

**అన్నాడీఎంకేతో పొత్తు..**

2023లో జయలలిత, సీఎన్ అన్నాదురైలపై అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. దీంతో, 2023లో ద్రవిడ పార్టీతో బీజేపీకి పొత్తు కుదరలేదు. ఫలితంగా ఈ రెండు పార్టీలు 2024 లోక్‌సభ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేసి ఘోర పరాజయాన్ని చవిచూశాయి. తమిళనాడులో బీజేపీ ఒక్కసీటు కూడా గెలవలేకపోయినప్పటికీ.. ఓటు బ్యాంకులో గణనీయమైన పెరుగుదల కన్పించింది. నిరంతరం సమస్యలను లేవనెత్తడంతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీని జనాల్లోకి తీసుకెళ్లేందుకు అన్నామలై కృషి చేశారు. మరోవైపు, అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు గురించి వార్తలు వచ్చాయి. అయితే, దాని గురించిన వివరాలపై అన్నామలై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. " దీనిపై హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. దయచేసి ఈ విషయంపై ఆయన స్పందనను తుది మాటగా తీసుకోండి" అని అన్నారు. కాగా.. ఈ టైంలో బీజేపీ చీఫ్ ఎంపిక ఉత్కంఠగా మారింది. అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి, అన్నామలై ఇద్దరూ పశ్చిమ తమిళనాడుకు చెందిన గౌండర్ వర్గానికి చెందినవారు. దీంతో, ఇతర సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని బీజేపీ చీఫ్ గా నియమించడంతో ఓటు బ్యాంకు పెరిగే అవకాశం ఉందని కాషాయ పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, అన్నామలై ఈ నెల 7న ఢిల్లీకి వెళ్తారని, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయి పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడి గురించి ఈ నెల 9న ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోన్న వేళ అన్నామలై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# ఆర్ట్ ఆఫ్ పేరేంటి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

## ఉత్తమ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ గా సర్టిఫికెట్ గ్రహీత కరకాల సుదర్శన్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 4 :** సెల్ ఫోన్ ల కు ,మత్తు పదార్థాలకు ,బానిసలై అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడుతున్న యువతను భౌతికంగా దండించకుండా, మానసికంగా మార్చేందుకు ఆర్ట్ ఆఫ్ పేరేంటి వినూత్న కార్యక్రమం శ్రీకారం చుట్టి యువతను సన్మార్గంలో నడిపేందుకు శిక్షణ పొందినట్లు కరకాల సుదర్శన్ వివరించారు. శుక్రవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని హోటల్ గ్రాండ్ మినార్వ్ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వ్యక్తుల నైపుణ్యత కు సంబంధించిన 50 రోజుల ఆన్ లైన్, రెండు రోజుల ఆఫ్ లైన్ సెషన్ ట్రైన్ ది ట్రైనర్ శిక్షణ అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ,మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ భువనగిరి పట్టణానికి చెందిన ,ఎల్ఐసి లో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నటు వంటి కరకాల సుదర్శన్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధినేత, ఫౌండర్, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ యువతి యువకులు విద్యార్థి దశలోని వారి యొక్క జీవిత లక్ష్యాలను ఎంచుకోవడంలో సఫలీకృతులు కాలేకపో తున్నారని, వాళ్లకు తెలియకుండా విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయడానికి, టైం మేనేజ్మెంట్, గోల్డ్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ కు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో కళాశాలలో నిర్వహిస్తాం అన్నారు. సమాజంలో నెలకొన్నటు వంటి బాల్య వివాహాలు, మహిళలపై అత్యాచారాలు, ఇవిటిజింగులు, డ్రగ్స్ తదితర అభివృద్ధి నిరోధించే అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులను ప్రజలను, చైతన్యవంతుల్ని చేసే దిశగా ముందుకు సాగేందుకు, కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సినీ నటుడు, వక్త, రచయిత, మోటివేషనల్ స్పీకర్ కె.వి ప్రదీప్ తో పాటు ఇంపాక్ట్ నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కే మాధవి, ఎల్ రమేష్, మహేందర్, వి.వి రమణ, విజయ్, శివ మెంటార్స్ కో మెంటర్స్ పాల్గొనడం జరిగింది. క్లాసుల్లో శిక్షణ మాకు శిక్షణ ఇవ్వడం జరిగింది మాకు ఈ శిక్షణ కాలంలో సహకరించినటువంటి మా టీం మెంటార్స్ కోమెంటార్స్ అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ స్వచ్ఛందంగా పని చేస్తుందని తెలంగాణ పాఠశాలల, కళాశాల యజమాన్యం మా సేవలను ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు.

# జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

జిల్లా వ్యాప్తంగా గంజాయిని మరియు మాదకద్రవ్యాలను రూపమాపలి.

దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదు.

ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీసు సిబ్బందితో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయాలి.



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 04 (తెలంగాణ సేన) :** ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులపై జిల్లా ఎస్పీ ఆరా తీశారు. సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులలో నిజాయితీగా బాధితులకు న్యాయం చేకూరే విధంగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పోక్సో కేసులలో నిర్ణీత సమయాలలో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపే దిశగా ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.హైవే దాబాలలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహించకుండా పర్యవేక్షించాలన్నారు. హైవేలలో ప్రమాదాలను నివారించడానికి హాల్టప్ ఏరియాలను గుర్తించి అందులోనే లారీలు వేచి ఉండేలా, రోడ్లపై పార్కింగ్లు చేయకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గంజాయి మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా అణిచివేయాలని తెలిపారు. గంజాయి స్మగ్లర్లు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గంజాయి పండించే వారిపై ప్రభుత్వం పథకాలు రాకుండా నివేదికలు అందించాలని తెలిపారు. గ్రామాలలో సందర్శిస్తూ ప్రజలకు మాదకద్రవ్యాల యొక్క అనర్థాలపై వివరించాలని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న పోలీసు మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రతివారం ఒక్కో గ్రామంలో ఏర్పాటు చేస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ ల పై, నూతన చట్టాల పై, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులు, పోక్సో కేసులు, అండ్ ఇన్వెస్టిగేషన్ కేసులపై విచారణ జరిపి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నందు రిసిప్షన్ లిస్టులో పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని బాధితులకు సరైన న్యాయం, సరైన సమయంలో అందించే విధంగా సిబ్బంది పనితీరు మెరుగుపరచాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సాక్షులను హాజరు పరచడంలో కోర్టులలో నిందితులకు సరైన శిక్షలు పడే విధంగా తన వంతు పాత్రను నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విడిసిలు ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు(బెల్ట్ షాపులు, కళ్ళు దుకాణాలు) అనుమతులు ఇవ్వకుండా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, అక్రమ వసూళ్లకు పాల్పడకుండా చూడాలన్నారు. పట్టణంలో ప్రత్యేకంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసి నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల వేలిముద్రలను సేకరించి ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్,డీఎస్పీ సిహెచ్ నాగేందర్,పోతారం శ్రీనివాస్, సిఐ లు భీమేష్,మొగిలి,రహీం పాషా,పాండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండెక్స్ ట్యాగ్ సర్టిఫికెట్



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్ సర్టిఫికెట్ లభించడం గర్వించదగ్గ విషయం చాపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు (సర్టిఫికెట్) తీసుకు వచ్చిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారిని సన్మానించిన తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం డైరెక్టర్లు మరియు సభ్యులు.సంఘ సభ్యులకు, అధికారులకు మరియు నియోజకవర్గ రైతులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట 2019 లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా(%శ్రూా%) ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా %+×% సర్టిఫికెట్ ను జారీచేయడం జరిగింది.నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారు.మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా , అధిక ధర లభిస్తూ ఉంటుంది.గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు మరియు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి మరియు బెంగళూరు నుంచి సైంటిస్ట్ లను పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగింది.2019 నుండి నర్సంపేట ప్రాంతంలో %ఖీూా% లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చి కి %+×% గుర్తింపు లభించడం కోసం ప్రయత్నించేయడం జరిగింది.తాజాగా జి ఐ ట్యాగ్ సర్టిఫికెట్ తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యింది . తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా చపాట వరంగల్ నర్సంపేట మిర్చి నిలిచింది.2019 సంవత్సరంలో ఆలోచించినటువంటి ఆలోచనల ఫలితం అప్పటి ఆలోచనలు ఇప్పుడు ఫలితాలు ఇచ్చాయి.అప్పటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను, ఇతర బ్యాంకు అధికారుల యొక్క అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గం లొ రాష్ట్రంలోనే అత్యధికంగా 89లను ఏర్పారు చేశాము.పార్టీలకు అతీతంగా 24లకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం జరిగింది.మిర్చి ,టర్మరిక్ , వెజిటేబుల్,ప్యాడితో పాటు ఇతర పంటల సంబంధించి ప్రత్యేకలు ఏర్పాటు చేసాము.దళిత రైతుల సంబందించిన, గిరిజన రైతులకు సంబంధించిన ఇలా అనేక రకాలైనలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాడు అన్నీ పరిశీలించి రైతులను ఈ సంగాల కిందికి తీసుకురావడం జరిగింది.లి నర్సంపేట నియోజకవర్గం లో 32,000 మంది రైతులను 89ల ద్వారా ఏకం చేసాము.అందులో నకిలీ పురుగు మందులు , బెడద లేకుండా, వాళ్ళే బిజినెస్ నిర్వహించు కోవడం నకిలీ విత్తనాల బెడద లేకుండా, వారే విత్తనాల వ్యాపారం చేసుకోవడం, విత్తనాలు తయారు చేయడం జరుగుతుంది.2 రెండు ప్లాంట్లను 60 లక్షల రూపాయలతో ఉచితంగానే ప్రభుత్వ సొమ్ముతో బుధరావుపేట గ్రామంలో ఒకటి, నర్సంపేట పట్టణంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది.అందులో ప్రత్యేకంగా మిర్చి %ఖీూా% తిమ్మంపేట, ప్రత్యేకంగా ఇవాళ దేశంలో నీ గుర్తింపు పొందే అటువంటి %ఖీూా% గా మన ముందు కనిపిస్తుంది.మన ప్రాంతంలో ముఖ్యంగా పూర్వపు వరంగల్ జిల్లాలో ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా, మహబుబాద్ జిల్లా తో పాటు, వరంగల్, హన్మకొండ జిల్లాలలో కూడా ఎక్కువగా, రైతులు పండిస్తున్నారు.ప్రత్యేకదృష్టి పెట్టి చపట మిర్చికి, భౌగోళిక గుర్తింపు కోసం ఆనాడే మూడు సంవత్సరాల ఆడిటి పూర్తి చేసిన తిమ్మంపేట మిర్చి ద్వారా హార్టికల్చరర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా చెన్నైలో ఉన్నటువంటి సంస్థకు అప్లికేషన్ పెట్టించము.దానికి సంబంధించిన అన్ని రకాల వివరాలు , సమావేశాలు, సమీక్షలు, పేపర్ వర్క్ గత మూడు సంవత్సర కృషి జరిగింది.ఇవాళ ఆ కృషి ఫలితాన్ని ఇచ్చింది, చాలా సంతోషంగా, ఆనందంగా ఉంది.ఇవాళ జియాలజీలకల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు అనేది ఇవాళ వరంగల్ చపాట మిర్చికి రావడం అందులో కృషి ఫలించడం చాలా సంతోషంగా ఉంది.కాబట్టి అయొక్క అభినందనలు తెలియజేస్తున్నాను.కేరళ లోని అఖిలభారత స్పైసిస్ బోర్డ్ కేరళలోని కొచ్చిన్ లొ ఉంది హెడ్ క్వార్ ఆ కొచ్చి కుడా నేను వెళ్ళడం జరిగింది.దానితో పాటు ఇవాళ స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హార్టికల్చరర్ ద్వారా పంటలు పండించే హార్టికల్చరర్ పంటల రైతులకి , సంబంధించి అనేక రకాల సబ్సిడీలు, హక్కులు, అనుభవాలు, శాస్త్రవేత్తల సలహాలు , సూచనలు అన్నీ అన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం సంబంధించి ఈ యొక్క మిర్చి అసోసియేషన్ ను స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి , సేవలను సద్వినియోగం పంచుకోవడానికి కృషి చేస్తాం ఈ స్థాయికి రావడానికి సంబంధించి అనేక మంది అధికారులు, చాలా మంది సహకరించారు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను రైతులకు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో తిమ్మంపేట మిర్చి అన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు, పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభోత్సవం

## స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన పట్టణవాసులు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ప్రతిభ స్వచ్ఛంద సేవ సంస్థ మరియు వజినపెల్లి లక్ష్మయ్య వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో చలివేంద్రం నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.చలివేంద్రం ప్రారంభించిన అనంతరం ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలందరు అవసర నిమిత్తం నర్సంపేటకు వచ్చేవారికి అంబేద్కర్ సెంటర్లో చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించడం దాహార్తిని తీర్చడం అభినందనీయం అని అన్నారు. సకల జీవకోటికి మీరే ప్రాణాధారం కాబట్టి వీటిని పొదుపుగా వాడుకొని వృధా చేయకుండా భూగర్భ జలాలను రాబోయే తరాల వారికి కూడా మనం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఆ తర్వాత ప్రతిభ సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన నీటిని మాత్రమే తాగడం వలన 85% వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు ఈ ఎండాకాలం లో ఎండ తీవ్రత నుండి మన శరీరాలను కాపాడుకోవాలని సూర్యం నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు పడే అవకాశాలు ఎండాకాలంలో ఎక్కువగా ఉంటాయని ఎవరికైనా ఎండ దెబ్బ తాకి డీహైడ్రేషన్ కు లోనైతే వెంటనే ఒక గ్లాసు నీటిలో ఒక చిటికెడు ఉప్పు ఒక చెంచా చక్కర ద్రావణాన్ని కలిపి తాగితే ఉపశమనం కలుగుతుందన్నారు కలుషిత నీరుగా అనుమానం వస్తే ఏ నీటినైనా కాచి చల్లార్చి వడపోసుకొని తాగితే ఎట్లాంటి అనారోగ్యాలు దరిచేరవని , అట్లే వర్షాకాలంలో నీరు కలుషితమైతే పై పద్ధతిని పాటించాలని ప్రజలను కోరినారు.ప్రకృతిని మానవులంతా కాపాడుకుంటేనే అతివృష్టి గాని అనావృష్టి గాని భూకంపాలు గాని వరదలుగాని జరగకుండా ఉంటాయని అన్నారు ప్రజలందరూ వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా మరియు చెక్ డ్యాములు ద్వారా కాపాడుకొని నిలువ ఉంచుకొని భూగర్భ జలాలను కాపాడుకోవాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మార్వో రాజేష్ వజినపెల్లి లక్ష్మయ్య ,వినియోగదారుల విజిలెన్స్ కమిటీ నెంబర్ నా గిల్లి సారంగం ,మొగిలి చర్ల రాము ,వెంకటాచారి ,కృష్ణ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నా రైతాంగం



**ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సేన బ్యూరో :** సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగాన్ని రైతులు సాగుచేస్తున్న పంట భూములకి పంట పెట్టుబడి ఆర్థిక సహాయం కింద ఒక ఎకరాకి 12000 రూపాయలు ఇస్తానని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఖరీఫ్ సీజన్ లో వేయవలసిన పంట పెట్టుబడి ఆర్థిక సహాయం అందక, ఈ యాసంగి పంటలో కూడా రైతు భరోసా నిధుల పూర్తి స్థాయిలో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురైనా సందర్భాలు కోకొల్లలు,మన ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం రైతుల సంఖ్య 1,63,359 మందిలో, ప్రస్తుతం రైతు భరోసా కేవలం ఒక ఎకరం ఉన్న రైతులు 11,397 ,రెండు ఎకరాలున్న రైతులు -30,199,మూడు ఎకరాలున్న రైతులు ం 36,514,నాలుగు ఎకరాలున్న -22,261 నాల్గు ఎకరాల వరకు ఉన్న మొత్తం రైతుల సంఖ్య -1,00,371 మందికి మాత్రమే రైతు భరోసా నిదులు తమ తమ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. జిల్లాలో రైతు భరోసా నిధులు జమ కానటువంటి రైతుల సంఖ్య 62 వేల 978 మందికి జమ కానటువంటి పరిస్థితి దాపురించింది.ఒక పక్కరాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీలో స్పష్టత లేకపోవడంతో జిల్లాలో పంట రుణమాఫీ కానీ రైతుల సంఖ్య 27,432 మందికి రుణమాఫీ కానటు వంటి పరిస్థితి ఉందని అయన అన్నారు.రైతు భరోసా ఇచ్చేదానిలో స్పష్టత లేదు,,, పంట రుణమాఫీలో స్పష్టత లేని కారణంగా రైతులు ఆర్థికంగా ఎదగలేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలన చేసి రైతులందరికి రైతు భరోసా నిధులతో పాటు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో మాఫీచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.ఇందులో పాల్గొన్న రైతులు ఊశన్న, బిక్కులాల్, భాస్కర్, ఎర్రన్న, మల్లేష్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఫ్యూచర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**ముధోల్:04ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చే సిన గురుకుల ప్రవేశ పరీక్షలు ఫలితా ల్లో ఫ్యూచర్ పాఠశాల విద్యార్థులు ఉ త్తమ ప్రతిభను కనబరిచినట్లు పాఠశా ల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ శుక్ర వారం తెలిపారు.మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో ఫ్యూచర్ పాఠశాల వి ద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయ గా 42 మంది విద్యార్థులుఎంపికయ్యా రని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశా ల ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ గురుకుల ప్రవేశ పరీక్షలను విద్యా ర్థులకు ప్రణాళికతో విద్యను అందిం చామన్నారు.ఈ సంవత్సరం 98 శా తం విద్యార్థులు ఎంపిక కావడం సం తోషకరమైన విషయమన్నారు.విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతోపాటు భ విష్యత్తు ప్రణాళికను ముందడుగులు వేసే విధంగా విద్యను బోధించడం జ రుగుతుందన్నారు. అనంతరం ఎంపి కైన విద్యార్థులను మిఠాయిలను తిని పించారు.ఈ కార్యక్రమంలో పోషకు లు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**ముధోల్:04ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పా ర్టీ మండల అధ్య క్షులు రావుల గంగారెడ్డి అన్నారు. శుక్ర వారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇం చార్జీ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయ ణరావు పటేల్ ఆదేశాల మేరకుమండ లంలోని అష్ట,గన్నోర, విట్టోలి గ్రామాల లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ముందు గా గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,అన్నా బహు సాటే, చిత్రప తి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూ లమాలలను వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యా న్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినా దానికి పిలుపునిచ్చారన్నారు.కుల మతాల మధ్య బీజేపీ చిచ్చు పెడు తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అందిస్తున్న పథకాలతో ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్,కిషన్ పటేల్, గోపిడి ప్రేమ్ నాథ్ రెడ్డి, పోతా రెడ్డి, భోజరెడ్డి, నర్సారెడ్డి, కాలేవార్ దిగంబర్, గంగాధర్, నర్సింలు, ము త్యం భూమన్న తో పాటు తదితరులు న్నారు.

## రాజీవ్ యువ వికాసానికి సద్వినియోగం చేసుకోవాలి



**ముధోల్:04ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాని కి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవా లని ముధోల్ ఎంపీడీవో శివ కుమార్ అన్నారు.శుక్రవారం ఏర్పాటుచేసిన వి లేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. మండలంలోని ఎస్సీ, ఎస్టి, బీ సీ , మైనార్టీ నిరుద్యోగ యువతకు ఉ పాధి అవకాశాలు కల్పించడానికి పథ కాన్ని ప్రవేశపెట్టిందన్నారు. యువత ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురో గతి పెంపొందించుకోవాలన్నారు. ఆస క్తి గలవారు ఈనెల 14వ తేదీలోగా మీ సేవలో దరఖాస్తులు చేసుకొని సంబం ధిత జిరాక్స్ పత్రాలను మండల పరిష త్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## బాసరలో వేద భారతి పాఠశాలలో విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి



**బాసర : ఏప్రిల్ 03:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా :-బాసర మండల కేంద్రంలో పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి వేద భారతి విద్యాలయంలో విషాదం చోటుచేసుకుంది గోదావరి నది వద్ద విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి. గత కొద్ది రోజుల క్రితమే అర్ధరాత్రి అనుమానాస్పతి స్థితిలో దాడికి గురై విద్యార్థి ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే తూప్రాన్ కు చెందిన లోహిత్ పై దాడి జరిగిన ఘటన మరువక ముందే .ఓ విద్యార్థి వేద భారతి పీఠం విద్యాలయంలో మరో విద్యార్థి పుష్కర ఘాట్ వద్ద శుక్రవారం ఉదయం బోరు వేయడానికి వెళ్లి గోదావరి నది వద్ద కరెంట్ షాక్ తో మృతి చెందాడు వరంగల్ జిల్లాకు చెందిన మణికంఠ ( 17) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాసరలో ఘనంగా నిర్వహించిన మావా పడి పూజ అంజన్న సేవలో



**బాసర: ఏప్రిల్ 04 తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా :-బాసర మండల గోకుల కృష్ణ మందిరం సన్నిధిలో అంజన్న స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు బాసర శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో స్వామికి అభిషేక అర్చన ప్రత్యేక పూజలు చేసి భక్తి గీతాలు అలంపించారు కన్న స్వాములు మరియు గంట స్వాముల.భక్తి గీతాలు భజనలతో. అలపనతో ప్రాంగణంలో నామస్మరణతో గోకుల కృష్ణ మందిరం మారు ముగింది. ఈ సందర్భంగా శీను గురుస్వామి. చుట్టుపక్క ఉన్న గ్రామాల స్వాములు వచ్చి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు మా అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

# ఘనంగా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సిద్దిపేట జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు,ముందుగా ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు రాష్ట్ర అధ్యక్షులు నరేష్ రెడ్డి ,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, సంతోష్ గజ్వేల్ నియోజక వర్గం అధ్యక్షులు హనుమాన్ దాస్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు,ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఐక్యంగా ఉండాలని, కోరుకుంటూ ఫ్లెక్సీ ప్రింటర్స్ వ్యాపారం రోజు రోజుకు నష్టాల్లో వెళుతుందని ముడి సరుకు ధరలు పెరిగిన ఫ్లెక్సీ ప్రింటర్స్ రెట్లు పెంచడం లేదని త్వరలో మనం అందరం కలిసి నిర్ణయించే ధరల ప్రకారమే ముందుకు సాగాలని,అన్నారు,పోటీ తత్వానికి వెళ్లి మనం నష్టపోకుండా చూడాలని కోరారు, అలాగే ప్రభుత్వం ఫ్లెక్సీ ప్రింటర్స్ వారికి అండగా ఉండాలని ఆకాంక్షించారు, సామాన్యులను అసామాన్యులను చేసేదే ఫ్లెక్సీ ప్రింటర్స్ అని,ఫ్లెక్సీ ప్రింటర్స్ వారికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కొత్తగూడ జర్నలిస్టులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండలం లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనిలి కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వ ర్యంలో లిమహబూ బాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి వినతి పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలో జర్నలిస్టుల అందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ధరిత్రికి ట్రంప్ తాపం!

'ఇది శక్తి పరివర్తన (శిలాజ ఇంధనాల నుంచి పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడడానికి మారడం)కు సమయం కాదు, ఇది శక్తి జోడింపు (కొత్త ఇంధన వనరులు, సాంకేతికతల అభివృద్ధి)కు తరుణమిది' అని అమెరికా ఇంధన శాఖ కార్యదర్శికి క్రిస్ రైట్ ఉద్ఘాటించారు. గత నెల హ్యూస్టన్‌లో ఒక అంతర్జాతీయ ఇంధన సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. ఇంధన కంపెనీల అధిపతులు ఆ రంగ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఆ వార్షిక అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న నాకు మన ప్రపంచం మారిపోయిందన్న వాస్తవం అవగతమయింది. అయినప్పటికీ వాతావరణ మార్పును తిరస్కరిస్తున్న విధానాలు ఎందుకు ప్రాబల్యం పొందుతున్నాయో అర్థం చేసుకోవలసి ఉన్నది. విధ్వంసకర వాతావరణ మార్పు ప్రభావాలను అరికట్టేందుకు శ్రద్ధ చూపకపోతే మానవాళి భవిష్యత్తు ఏమిటి? ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న విపత్కర వాతావరణ వాస్తవాలను గుర్తించకుండా ఊహాలోకంలో ఉండిపోతే ఎలా? ట్రంప్ ప్రభుత్వ ఇంధన విధానం అమెరికా, ఇతర సంపన్న పాశ్చాత్య సమాజాలలో గానీ, అభివృద్ధి చెందుతున్న దేశాల సమాజాలలో గానీ భారీ మార్పులకు దారితీయదు.అమెరికా విధానాలలో మార్పుకు కారణాలు ఏమిటి? మొదటిది అమెరికా ప్రభుత్వం 36 లక్షల కోట్ల డాలర్లకు పెరగడం. రక్షణ రంగంపై చేస్తున్న వ్యయాల కంటే వడ్డీ చెల్లింపులకే ఎక్కువగా ఖర్చు చేయవలసివస్తోంది! ఈ ఇబ్బంది నుంచి బయటపడేందుకు మార్గం పునః పారిశ్రామికీకరణే గానీ పారిశ్రామిక కార్యకలాపాలను, సామర్థ్యాన్ని తగ్గించుకోవడం ఎంత మాత్రం కాదని క్రిస్ రైట్ స్పష్టం చేశారు. ఈ కారణంగా ఆన్ షోర్ తయారీ (దేశంలోనే సరుకులను ఉత్పత్తి చేయడం)కి అగ్ర ప్రాధాన్యమిస్తున్నారు. మరి దేశంలో పెరిగే పారిశ్రామిక కార్యకలాపాలకు మరింత అధికంగా విద్యుత్ అవసరమవుతుంది. రెండో కారణం అనేక కొత్త రంగాలలో చైనా అగ్రగామిగా పురోగమించడం. సరఫరా గొలుసుల నుంచి విద్యుత్ వాహనాలను ఉత్పత్తి చేయడం, సౌర శక్తి ఉత్పాదనలోను చైనా తిరుగులేని రీతిలో అగ్రగామిగా ఉన్నది. కృత్రిమ మేధ రంగంలో ఆధిపత్య పోటీలో ఎట్టి పరిస్థితులలోను చైనాకంటే వెనుకబడి పోకూడదని ట్రంప్ ప్రభుత్వం సంకల్పించుకున్నది. మరి ఈ పోటీలో నెగ్గాలంటే ఇంధన సాంద్ర డేటా సెంటర్‌లను ఇంతకు ముందు కంటే మరింత వేగవంతంగా నిర్మించుకోవలసి ఉన్నది. అమెరికాలో ఇప్పుడు 5000 డేటా సెంటర్‌లు ఉన్నాయి. ఇవి అమెరికాలోని మొత్తం గ్రిడ్ %-%ఆధారిత విద్యుత్‌లో 3 శాతాన్ని వినియోగించుకుంటున్నాయి. ఈ విద్యుత్ వినియోగం త్వరలోనే మరింత భారీ స్థాయిలో పెరిగిపోయే అవకాశమున్నది. ఈ దశాబ్దం తుది సంవత్సరాల నాటికే డేటా సెంటర్‌లు వినియోగించుకునే విద్యుత్ 8 నుంచి 12 శాతం మేరకు పెరిగిపోయే అవకాశమున్నది. ఇందుకు విద్యుదుత్పత్తిని గణనీయంగా పెంచవలసిన అవసరమున్నది.మరి విద్యుదుత్పత్తిని భారీ స్థాయిలో పెంచేందుకు వనరులు ఏమిటి? విద్యుత్ సరఫరాకు సౌరశక్తి, పవనశక్తి మొదలైన పునరుత్పాదక వనరులపై ఆధారపడే ప్రసక్తే లేదని ట్రంప్ ప్రభుత్వం తెగేసి చెప్పుతోంది. అమెరికాకు అవసరమైన విద్యుత్‌లో కేవలం 3 శాతాన్ని మాత్రమే పునరుత్పాదక వనరుల ద్వారా సమకూరుతుందని క్రిస్ రైట్ చెప్పారు. ఆ తరహా విద్యుదుత్పత్తికి భారీ పెట్టుబడులు పెట్టి నప్పటికీ ప్రయోజనం లేకపోయిందని కూడా ఆయన అన్నారు. ఈ పరిస్థితుల్లో శక్తి పరివర్తన అనేది జరిగేది కాదని ఆయన ముక్తాయించారు. అయితే గత ఏడాది అమెరికాలో బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిని పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుదుత్పాదన అధిగమించింది. అమెరికాకు అవసరమైన విద్యుత్‌లో 15 నుంచి 17 శాతం మేరకు పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారంగా ఉత్పత్తి అవుతోంది.ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టకముందు అధికారంలో ఉన్న జోబైడెన్ ప్రభుత్వం దూరదృష్టి లేకుండా వాతావరణ మార్పును నిరోధించేందుకు ప్రాధాన్యమిచ్చి అందుకనుగుణమైన ఇంధన విధానాలను అనుసరించిందని, ఈ కారణంగానే విద్యుత్ వ్యయం భారీగా పెరిగిపోయిందని ట్రంప్ ప్రభుత్వ అధికారులు విమర్శిస్తున్నారు. విద్యుదుత్పత్తికి శిలాజ ఇంధనమైన సహజ వాయువును గరిష్ఠంగా వినియోగించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం సంకల్పించింది (బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిని కూడా విరివిగా చేపట్టే ఆలోచన కూడా చేస్తున్నారు). మరి సహజ వాయువును విద్యుదుత్పత్తికి వినియోగించుకోవడమంటే హరిత గృహ వాయువుల ఉద్గారాలు పెరిగిపోవడం ఖాయం. అయితే కార్బన్ మోనాక్సైడ్ (పరిసరాలను కలుషితం చేసే వాయువు)లా కార్బన్ డై ఆక్సైడ్ కాదని కాలుష్యకారక వాయువు కాదని క్రిస్ రైట్ అన్నారు. ఒకటి మాత్రం వాస్తవం: అమెరికా ప్రణాళికలలో వాతావరణ మార్పును నిరోధించేందుకు ప్రాధాన్యం లేదు.సహజ వాయువును పెద్ద ఎత్తున ఎగుమతి చేసే యోచనలో ట్రంప్ ప్రభుత్వమున్నది. దీనివల్ల భారత్ లాంటి దేశాలలో విద్యుదుత్పత్తికి బొగ్గు బదులు సహజ వాయువు వినియోగం అధికమవుతుందని, తద్వారా కాలుష్యకారక వాము ఉద్గారాలు తగ్గతాయని, వాతావరణ మార్పును అరిట్టేందుకు దోహదం జరుగతుందని ట్రంప్ ప్రభుత్వ అధికారులు వాదిస్తున్నారు (బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిలో కంటే సహజవాయువు ఆధారిత విద్యుదుత్పత్తిలో ఉద్గారాలు తక్కువగా ఉంటాయి). సహజవాయువు ఉత్పత్తి, వినియోగం ద్వారా మిథేన్ ఉద్గారాలను తగ్గించేందుకు పెట్టుబడులు పెట్టే విషయం కూడా పరిశీలనలో ఉన్నది. అయితే ట్రంప్ ప్రభుత్వంలో వాతావరణ మార్పునిరోధాన్ని గట్టిగా పట్టించుకునే అధికారి ఒక్కరూ లేరు అన్నది వాస్తవం. అణు విద్యుదుత్పత్తిని ఇతోధికంగా పెంచే విషయమై అమెరికా మళ్లీ దృష్టి కేంద్రీకరిస్తోంది. ఉదజని విద్యుత్ (హైడ్రోజన్ పవర్)ను అభివృద్ధిపరుచుకునే ప్రణాళికలు ఏవీ సఫలం కాలేదు. దీంతో బ్రౌన్ ఎనర్జీపై ఆధారపడదానికి ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించుకున్నది.ఇక్కడే అసలు సమస్య ఉంది. 2030 సంవత్సరం నాటికి తమ హరిత గృహ వాయువుల ఉద్గారాలను 50 శాతం మేరకు తగ్గిస్తామని అమెరికా హామీ ఇచ్చింది. ఆ హామీ సంగతి ఏమోగానీ అమెరికాలో ఆ ఉద్గారాలు మరింతగా పెరిగిపోయే అవకాశం స్పష్టంగా ఉన్నది. దీనివల్ల గ్లోబల్ కార్బన్ బడ్జెట్‌లో అమెరికా వాటా మరింతగా పెరిగిపోవడం ఖాయం. నిజానికి శిలాజ ఇంధనాల వాడకాన్ని అమెరికా లాంటి దేశాలు సత్వరమే పూర్తిగా తగ్గించుకోవాలి. అందుకు మారుగా వాటి వినియోగాన్ని మరింతగాపెంచుకోవడానికి అమెరికా సంసిద్ధమయిది. మానవాళికి వాతావరణ మార్పు విపత్తును నివారించాలంటే ప్రపంచ ఉష్ణోగ్రతల పెరుగుదల 1.5 డిగ్రీ సెంటీగ్రేడ్ కంటే తక్కువగా ఉండాలి. అమెరికా బ్రౌన్ ఎనర్జీ విధానంతో ఆ లక్ష్య సాధన దాదాపుగా అసాధ్యం. ముంచుకువస్తోన్న ప్రమాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలనే నేను ఇది రాస్తున్నాను. వాస్తవాలను విస్మరించి గాలి మేడలు కట్టుకోకూడదు. చారిత్రకంగా గరిష్ఠంగా కాలుష్యకారక వాయు ఉద్గారాలకు, ఏటా హరిత గృహ వాయువుల ఉద్గారంలో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న అమెరికా బ్రౌన్ ఎనర్జీ విధానం (శిలాజ ఇంధనాలను అత్యధికంగా వినియోగించుకోవడం) పర్యవసానాలు భయానకంగా ఉంటాయి.. మనం ఏమి చేయాలి?

# అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తికి కనీస సౌకర్యాలు కల్పించాలి పట్టాలు ఇవ్వాలి



**నర్సంపేట తెలంగాణ సేన న్యూస్ :** రోజున ఆధ్వర్యంలో నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం పాతవద్దనిర్వహించిరిలే దీక్షలు 11రోజు చేరుకోవడం జరిగింది దీక్షకి .సభాధ్యక్షులుగా. కమిటీనగర అధ్యక్షులు లిజలగం రమేష్%ణదీణూా% జిల్లా అధ్యక్షులు నిర్వహించగా ముఖ్య అతిధులుగా. దళితరత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అందే రవి%ణదీణూా% ప్రజా దండోరా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు. దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడుగుల విజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ నగరంలోని.గరీబస్తీనిలువ నీడలేని గుడిసె వాసులకు కరెంటు సౌకర్యం కల్పించాలి.గుడిసెలుకు పట్టాలు ఇచ్చి కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి నర్సంపేట పట్టణంలో నిలువ.నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని నాలుగు సంవత్స రాలుగా కావస్తుంది కాలనీలో కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గుర్తించి కాలనీకి సౌకర్యం కల్పించారు. కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు.గుడిసె వాసుల పోరాటానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ప్రత్యక్ష పోరాటాల్లో అండగా ఉండి పోరాటం చేస్తాం అని అన్నారు అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదలస్వాధీనంలోనిప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతా యని తెలిపారు. వరంగల్ రోడ్ లోని 813 సర్వేనెంబర్ పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర గరీబస్తికాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో కూర్చున్న సారమ్మ సరోజన స్వరూప జయ శారద శ్రీకాంత్ చారి సుధాకర్ ఉప్పన్నరాములు సమ్మక్క సరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ నాగలక్ష్మి రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్



**కొత్తగూడెం తెలంగాణ సేన :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకం కు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్లను తీసుకోవడం కోసం ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ రమాదేవి తెలిపారు.ఎస్సీ. ఎస్టీ. బీసీ . మైనార్టీ . ఓబీసీ కులాలకు చెందిన లబ్ధిదారులు ఆన్లైన్లో చేసిన అప్లికేషన్ను హెల్ప్ డెస్క్ లో ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రప్రసాద్, మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీవో రామకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి మంత్రి గారికి వినతిపత్రం

**సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క**



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్కకి వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క అర్హులైన వారందరికీ తప్పకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన సీతక్క.

# బార్ సెక్రటరీగా బొల్లెపల్లి కుమార్




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 4 :** ఉత్కంఠ భరితంగా సాగిన బార్ అసోసియేషన్ ఎన్నికలల్లో, బల్లేపల్లి కుమార్ ఘన విజయం సాధించారు.శుక్రవారం భువనగిరి టులో బార్ అసోసియేషన్ ఎన్నిక లు నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖులు న్యాయవాదులు ఇతర రంగాల వారు శు భాకాంక్షలు తెలిపారు.బాల్యం నుంచే ఉద్యమాల దిట్ట సమస్యలు పరిష్కరించే ప్రజా ప్రతినిధిగా కుమార్ ఉద్యమ పోరాట పాఠాలు చిన్నతనం నుంచే నేర్చుకున్నారు . కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా భూమిలేని పేదలకు భూమి పంచాలని,భూ పోరాటాలు చేసి, కార్మికులకు కనీస వేతనం అమలు కై ఎన్నో పోరాటాలతో తనదైన గుర్తింపు సొంతం చేసుకున్నాడు. తను చదువుతున్న కాలంలోనే పేద విద్యార్థుల కోసం మెస్ చార్జీలు,స్కాలర్షిప్, నిరుద్యోగ వంటి పోరాటాల తో అన్ని రంగాల వర్గాల వారి సత్సంబంధాలతో కలిసిమెలిసి ఉద్యమాలు నడిపించే ఘనత కుమార్ ప్రత్యేకత. యువత కోసం,ఉద్యోగాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తూ. మండలంలోని అనాజిపురం గ్రామ సర్పంచిగా ఉన్న సమయంలో ఎందరికో పేద ప్రజలకు వితంతువు,రేషన్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయించారు. అన్ని రంగాలలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో,లక్ష్యం వైపు అడుగులు వేస్తూ,సమస్య వచ్చిందంటే పరిష్కరించే వరకు పట్టు వదలని విక్రమార్కుడు బొల్లెపల్లి కుమార్. చిన్నతనంలోనే వార్డు మెంబర్ నుంచి గ్రామ చరిత్రలోనే సిపిఎం పార్టీ మొట్టమొదటి సర్పంచ్ , అంచలంచెలుగా ఎదుగుతూ , నేడు భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో భారీ మెజార్టీతో బార్ సెక్రెటరీ గా డాక్టర్. బొల్లెపల్లి కుమార్ ఎన్నికైన సందర్భంగా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీపీ మండల్ అవార్డు పోస్టర్ ఆవిష్కరణ



**తెలంగాణ సేన న్యూస్ సోమాజిగూడ :** బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు, బీపీ మండల్ అవార్డ్స్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఓబీసీలు భారతదేశంలో 27% విద్యా, ఉద్యోగ కేంద్ర ప్రభుత్వ ప్రవేట్ రంగాలలో రిజర్వేషన్లను తీసుకొచ్చినటువంటి బీసీల ఆరాధ్య దైవం అని కొనియాడారు.యాదవ రాజ్యాధికార సాధన సమితి సభ్యులను బేరి రామచంద్ర యాదవ్ వై ఆర్ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టుల ఫోరం మేకల కృష్ణ, జవహర్ నగర్ కార్పొరేటర్ మేకల లలిత యాదవ్, బిసి సంఘాల జేఏసీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, యూనిటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు సాలూరి రామకృష్ణ, బహుజనసేవ రాష్ట్ర అధ్యక్షులు వాసుకి యాదవ్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జల నరేందర్ నేత, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# నివేదిక పంపి చర్యలు చేపడుతాం

**అకాల వర్షానికి నష్టపోయిన వారికి, ప్రభుత్వం అండగా ఉంటుంది**
**ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**రైతులకు భరోసా ఇచ్చిన కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 4 :** అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల నివేదికలను, ప్రభుత్వానికి పంపించి చర్యలు చేపడతామని రైతులకు ,కలెక్టర్ హనుమంతరావు భరోసా ఇచ్చారు.గురువారం కురిసిన అకాల వర్షం ,ఈదురు గాలులు, వడగళ్ల వానతో జిల్లాలో వరి పంటలు, కూరగాయలతో పాటు ఇతర తోటలు, చాలావరకు దెబ్బతిన్నాయి. శుక్రవారం కలెక్టర్ తుర్కపల్లి మండలంలోని పంట పొలాలు పొలాలు ,తోటలను నష్టపోయిన రైతులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు.ఎన్నో వ్యయప్రయాసాల కు ఓర్చి పండించిన పంటలు, జిల్లాలో కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను, తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి, దయ్యం బండ తండాలో, వరి చేనులు , మామిడి తోటలు, కాయగూరల పంటలు, మిర్చి వంటి వివిధ రకాల పంటలు వేసి నందున్న చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో నష్టపోయిన రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్టపోయారని ,దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో , క్షేత్రస్థాయిలో పంటలను, తోటలను పరిశీలించ నున్నట్లు తెలిపారు. అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని, ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.నష్టపోయిన ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు.కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యనాయక్ , హార్టికల్చర్ అధికారి సుభాషిణి,యం పి డి ఓ, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# వైద్యాధికారిని విధుల నుండి తొలగించాలి



**నర్సంపేట తెలంగాణ సేన న్యూస్ :** జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడినట్టు వచ్చిన వార్త కథనాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి విధుల నుండి బహిష్కరించాలని %దీ=ఖ% జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.కొత్తగా ఆశలను రిక్రూట్ చేసుకోవాలంటే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశాల నియామకాలు చేపట్టాలని సర్కిలర్ ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఈ అధికారి చేతివాటం తీసుకొని వరంగల్ జిల్లాలో సుమారు 20 మంది ఆశాలను ఎలా రిక్రూట్ చేశారని ప్రశ్నించారు.ఇన్చార్జి జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తిరిగి విధులను అప్పగించడం శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందని దీని వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఉన్న ఈ అధికారి ఆశా వర్కర్ల పైన గతంలో కూడా మానసిక ఒత్తిడికి గురిచేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన అనేక ఘటనలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రో హెూమియోపతిలో దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స



**హైద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 4:** ఎలక్ట్రో హెూమియోపతి వైద్యం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు అద్భుతమైన చికిత్స అందిస్తున్నామని తెలంగాణ ఎలక్ట్రో హెూమియోపతి వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి గంగాధర్ అన్నారు.ఎలక్ట్రో హెూమియోపతి వైద్య విధానం ఆవిష్కర్త డాక్టర్ కౌంట్ సీజర్ మాటి 129 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తమ ఎలక్ట్రో హెూమియోపతి వైద్య విధానానికి క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నామని అన్నారు. సమాజంలోని పేద మధ్యతరగతి ప్రజలకు అనేక రకాల రుగ్మతలు, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందిస్తూ వైద్యులుగా తాము ప్రజల నుండి మన్నలను పొందుతున్నామని ఆయన అన్నారు.అనంతరం తెలంగాణ ఎలక్ట్రో హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ఈశ్వర్ కుమార్, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ బాబు, కోశాధికారి డాక్టర్ విజయకుమార్, ప్రతినిధులు డాక్టర్ రబ్బాని, డాక్టర్ హుస్సేన్ భాష, డాక్టర్ నరసింహ, డాక్టర్ శంకర్ గౌడ్, డాక్టర్ వసీఉద్దీన్, డాక్టర్ ఫోర్కాన్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) కేసముద్రం మండల అధ్యక్షుడిగా కున్సోత్ దేవేందర్ నాయక్

**నియామక పత్రం అందజేసిన బోడ లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ చందులాల్**



**మహబూబాబాద్ ఏప్రిల్ 04 తెలంగాణ సేన న్యూస్ :** లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) కేసముద్రం మండల అధ్యక్షుడుగా కూన్సోత్ దేవేందర్ నాయక్ ఎన్నికయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో దేవేందర్ నాయక్ ను కేసముద్రం మండల అధ్యక్షుడిగా బోడ లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ చందూలాల్, భూక్య రామ్మూర్తి చేతుల మీదుగా నియామక పత్రాన్ని దేవేందర్ నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కేసముద్రం మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.... నా మీద ఎంతో నమ్మకంతో కేసముద్రం మండల బాధ్యతలను అప్పజెప్పిన బోడ లక్ష్మణ్ నాయక్ కి, ఆంగోత్ చందులాల్ కి, భూక్య రామ్మూర్తి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ హెచ్ పి ఎస్ బలోపేతంకై, లంబాడి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడ్ రవి నాయక్, వీరన్న, బోడ చందులాల్, అజ్మీర శ్రీనివాస్, తేజావత్ మంగీలాల్, బానోత్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన నూతన డిపో మేనేజర్



**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 4 :** కలెక్టర్ హనుమంతరావు ను, బదిలీపై వచ్చిన టిఎస్ ఆర్టీసీ నూతన డి ఎం సిహెచ్ మురళి కృష్ణ , మర్యాదపూర్వకంగా శాలువాతో కలిసి సత్కరించారు. యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కరరావు, యాదాద్రి భువనగిరి జిల్లా డిటిఓ ఆనంద్ ఏసీపీ రమేష్ కుమార్, యాదగిరిగుట్ట పట్టణ, ట్రాఫిక్ సిఐల ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# మునగాకు నీరు తాగండి.. ఊహించని ప్రయోజనాలు పొందండి!



ఆయుర్వేదంలో మునగను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు.. ఎందుకంటే శరీరానికి అవసరమైన అన్ని పోషకవిలువలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. మునగ చెట్ల ఆకులు, కాయలు, పూలు, మరియు వేర్లు ఇలా అన్ని భాగాలూ ఉపయోగకారమే. వీటిలో శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్స్ ఏ, సి, ఈ, తోపాటు పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాల్షియం ఎముకల దృఢత్వానికి అత్యంత కీలకం.మునగాకు పోషకాల ఖజానగా పిలుస్తారు. మునగ ఆకులకి ఆయుర్వేదంలో కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఆయుర్వేదంలో చెప్పిన విధంగా వాత, కఫ, పీత వంటి రోగాలను నయం చెయ్యగల లక్షణం మునగ ఆకులకు ఉంది. పరగడుపున మునగ ఆకుల నీటిని తాగడం వలన, శరీరంలో ఉండే మలినాలు శుభ్రం చేస్తుంది. అంతేకాకుండా రక్తంలో చెక్కర స్థాయిని నియంత్రణలో ఉంచడంలోనూ తోడ్పడుతుంది. దీనితో పాటు శరీరానికి అవసరమైన శక్తిని కూడా అందుతుంది. మునగాకులో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మునగాకు రసం శరీరంలో కొవ్వును కరిగించి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. మునగలోని గుణాలు దీర్ఘకాలిక వ్యాధులైన గుండె, మధుమేహాన్ని నియంత్రించడంలో తోడ్పడతాయి. మునగ ఆకుల నీటిని ప్రతిరోజు తాగడం వల్ల ఇలాంటి వ్యాధులు దరి చేరకుండా కాపాడుతుంది. కీళ్లనొప్పులతో బాధపడేవారు మునగాకుల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఇంఫ్లమేషన్ తగ్గి, కీళ్ల నొప్పులు దూరమవుతాయి. ప్రతి రోజూ ఉదయం పరగడుపున మునగాకు నీటిని తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. రోగ నిరోధక వ్యవస్థను బల పరుస్తుంది. దీంతో పలు రకాల ఇన్ ఫెక్షన్లు, రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. డయాబెటిస్ రోగులకు మునగాకు రసం చాలా ప్రయోజనకరం. శరీరంలోని విషతత్వాలను తొలగించడానికి మునగాకు రసం సహాయపడుతుంది. ఉదయాన్నే మునగాకు రసం తాగడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మితంగా తీసుకోవడం మంచిది.

## సమ్మర్‌లో చల్లగా ఉండాలంటే!



వేసవి కాలం వచ్చేసింది. రోజు రోజుకు ఎండ తీవ్రత విపరీతంగా పెరిగిపోతుంది. భానుడు భగ భగలతో తన ప్రతాపం చూపెడుతున్నాడు. దీంతో చాలా మంది ఏదైనా పని కోసం బయటకు వెళ్లాలంటే, భయపడిపోతున్నారు. ఎందుకంటే విపరీతమైన వేడితో చాలా ఇబ్బందిపడాల్సి వస్తుంది. ముఖ్యంగా బయటకు వెళ్తే వడదెబ్బ తలగడం వలన అలసట వంటి అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందువలన ఎప్పుడూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం వలన అలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కాగా, సమ్మర్‌లో మీ శరీరం ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. వేసవి రోజుల్లో మీ శరీరం చల్లగా ఉంచుకోవాలంట. తప్పకుండా రోజూ ఎక్కవ మోతాదులో మంచి నీరు తాగడమే కాకుండా, హైడ్రేటింగ్ జ్యూస్‌లు తీసుకోవాలంట. వేసవిలో చాలా వేడి ఉక్కపోత ఉంటుంది. అందువల ఇలాంటి సమయంలో వేడి నీటికంటే చన్నీటి స్నానమే ఉత్తమం. చల్లటి నీటితో స్నానం చేయడం వలన శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుందంటున్నారు నిపుణులు. వేసవిలో ఎక్కువ నీరు ఉండే పండ్లను మాత్రమే తీసుకోవాలి. మీ ఆహారంలో హైడ్రేటెడ్ ఫ్రూట్స్, కూరగాయలు తీసుకోవడం వలన శరీరం చల్లగా ఉంటుంది. వేడి నుంచి ఉపశమనం పొందవచ్చు. వేసవి రోజల్లో మీరు ధరించే దుస్తులు కూడా మీ శరీర ఉష్ణోగ్రతపై ప్రభావం చూపిస్తాయి. అందువలన తేలికగా, వదులుగా ఉండే దుస్తులను ఎంచుకోవడం ఉత్తమం.

## ఉల్లిపాయ టీ ఆరోగ్య ప్రయోజనాలు



ఉదయం చాలామంది నిద్ర లేవగానే బెడ్ కాఫీ, టీ తాగుతూ ఉంటారు. కొంతమంది అయితే రెండు మూడు కప్పులు కూడా తాగుతూ ఉంటారు. నిజానికి కాఫీకి ఇలా ప్రతిరోజు టీలు, కాఫీలు తాగడం మంచిదేనా? ఇలా తాగడం అస్సలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం టీలు కాఫీలు అతిగా తాగడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా రోజు ఉదయాన్నే టీ, కాఫీ తాగడం వల్ల కొంతమందిలో పొట్ట సంబంధిత సమస్యలు కూడా వస్తున్నాయి. అందుకే టీ, కాఫీలకు బదులుగా ఉదయాన్నే ఉల్లిపాయతో తయారు చేసిన టీ తాగితే అధిక బెనిఫిట్స్ పొందుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయ టీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. దీనిలో లభించే మూలకాలు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఉల్లిపాయతో చేసిన టీ ఉదయాన్నే తాగడం వల్ల శరీరానికి ఫ్లేవనాల్ అనే పోషకం పుష్కలంగా లభించి.. రక్తపోటును నియంత్రిస్తుంది. ముఖ్యంగా ఉల్లిపాయ టీ తాగడం వల్ల గుండె సంబంధిత సమస్యలు కూడా రాకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ ఆనియన్ టీని ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు.. దీనికి కావాల్సిందల్లా కొన్ని మసాలా దినుసులు, ఉల్లిపాయలు. ఉల్లిపాయ టీ నిద్రలేమి, అధిక రక్తపోటు, క్యాన్సర్, చక్కెర స్థాయి, రక్తహీనత, కడుపు సంబంధిత వ్యాధి, బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. మీరు వ్యాధులను దూరంగా ఉంచుకోవాలనుకుంటే ఈరోజు నుండే ఉల్లిపాయ టీని క్రమం తప్పకుండా తాగడం అలవాటు చేసుకోండి. ఉల్లిపాయ టీ తాగడం మీకు కొంచెం వింతగా అనిపించవచ్చు. కానీ మీరు దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే దాని ప్రయోజనాలను మీరు స్పష్టంగా చూస్తారు. ఉల్లిపాయ టీ క్యాన్సర్‌లో సహాయపడుతుంది. మధుమేహం నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్తపోటు నివారణగా పనిచేస్తుంది. ముందుగా ఈ ఉల్లిపాయ టీని తయారు చేసుకోవడానికి ఓ పెద్ద బౌల్ తీసుకోవాలి. అందులో రెండు గ్లాసుల నీటిని పోసుకొని మసాలా దినుసులు అన్ని వేసుకొని, ఉల్లిపాయలు వేసుకొని బాగా ఉడకబెట్టుకోండి. ఇలా అన్నీ ఉడకబెట్టిన తర్వాత ఒక గాజు గ్లాసులోకి టీని సర్వ్ చేసుకుని, అందులో కావలసినంత తేనెను వేసుకొని బాగా మిక్స్ చేసుకోండి. ఇలా మిక్స్ చేసుకుని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే.. అన్ని రకాల అనారోగ్య సమస్యలు దూరమవుతాయి.

## శరీరానికి కావాల్సిన పోషకాలు అందించే టాప్ బెస్ట్ ఫుడ్స్



శరీర ఆరోగ్యం మాంసం మరియు తేలికపాటి జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం శరీరానికి తగిన పోషకాలను అందించాలి. కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలు ఇమ్యూనిటీని పెంచి, జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది, శరీరం స్ఫూర్తివంతంగా ఉంటుంది. ఆహారం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశం. సరైన ఆహారం తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పోషక విలువలతో నిండిన కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి తగిన న్యూట్రియంట్స్ అందుతాయి. ఆహారం ద్వారా శరీరానికి తగిన ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు అందిస్తే ఆరోగ్య సమస్యల నుండి రక్షణ పొందవచ్చు. నల్ల నువ్వులు పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో అధికంగా కాల్షియం, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు చాలా మేలు చేస్తాయి. వీటిని తరచుగా ఆహారంలో చేర్చుకుంటే ఎముకలు బలంగా మారటమే కాకుండా శక్తివంతంగా మారుతాయి. నువ్వుల నూనెను వాడడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. మఖానా తక్కువ క్యాలరీలతో పాటు మంచి పోషకాలను కలిగి ఉంటుంది. వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మఖానాలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఇవి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. పొడిగా ఉండే మఖానాను కాస్త వేయించి తినడం వల్ల రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యకరంగా కూడా ఉంటుంది. కలోంజీ గింజల్లో అనేక పోషకాలు ఉండటంతో శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరచటంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతి రోజు తక్కువ మోతాదులో కలోంజీ గింజలు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మొలకలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజలతో నిండి ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలను తగ్గించటంతో పాటు శరీరానికి తగిన విటమిన్లను అందిస్తాయి. మొలకలు తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గిపోతుంది. వీటిని ఉడికించి లేదా పచ్చిగా తీసుకోవచ్చు. పనసలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనిలో విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండటంతో శరీరానికి తగిన పోషకాలు అందుతాయి. పనస తినడం వల్ల గట్ హెల్త్ మెరుగుపడుతుంది. బాదంలో శరీరానికి అవసరమైన ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచటంతో పాటు శరీరానికి తగిన శక్తిని అందిస్తాయి. బాదాన్ని రాత్రి నీటిలో నానబెట్టి తినడం వల్ల ఇంకా మంచి ప్రయోజనాలు పొందవచ్చు. మిల్లెట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ధాన్యాలు. వీటిలో ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇవి శరీరానికి పోషకాలను అందించడంలో సహాయపడతాయి. మిల్లెట్స్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా బరువు అదుపులో ఉంటుంది. ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రతిరోజూ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 05 - 04 - 2025

# చట్టసభలకూ పరిమితులు!

నిబద్ధత, సచ్ఛీలత, నిబంధనలపట్ల సంపూర్ణ అవగాహన కలిగినవారి సారథ్యంలో చట్టసభలుంటే అలాంటిచోట ఆరోగ్యవంతమైన చర్చలు జరుగుతాయి. ప్రజాస్వామ్యానికి ఆ సభ తలమానికమవు తుంది. కానీ అధికార పక్షానికి వంతపాడేవారు, వారి ఇష్టారాజ్యానికి పక్కతాళం వేసేవారు అధ్యక్ష స్థానాల్లో కూర్చుంటున్నారు. తాము ఎవరికీ జవాబుదారీ కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అలాంటి బాపతు నేతలకు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. తనను బిహార్ శాసనమండలి నుంచి బహిష్కరించటాన్ని సవాలుచేస్తూ ఆర్జేడీ సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అంగీకరిస్తూ ఆయన్ను తక్షణం సభలోకి అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సభ్యుల అనుచిత ప్రవర్తనకు తగిన శిక్ష ఉండాలితప్ప మితిమీరకూడదని తేల్చిచెప్పింది. నిరుడు మార్చిలో గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలోనూ, ఆ తర్వాత ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంలోనూ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై సునీల్ కుమార్ సింగ్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్నది అభియోగం. పాము కుబుసం విడిచినట్టు తరచు రాజకీయ అభిప్రాయాలు మార్చుకోవటం నితీశ్‌కు అలవాటని, ఇప్పటికి తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి అయినా ఎమ్మెల్యేగా ప్రజలనుంచి ఎన్నిక కాలేదని సునీల్‌కుమార్ సింగ్ విమర్శించారు. అధికారమే పరమావధిగా ఒకసారి యూపీఏ, మరోసారి ఎన్డీయే కూటములతో చెలిమి చేయటాన్ని ఎద్దేవా చేస్తూ ఆయన్ను 'పాల్తూరామ్' అని హేళన చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి నివేదించారు. సునీల్ తప్పు చేశారని ఎథిక్స్ కమిటీ నిర్ధారించి సభా బహిష్కారానికి సిఫార్సుచేసింది. శాసనమండలి దీన్ని ఆమోదించి ఆయన్ను బహిష్కరిస్తూ తీర్మానించింది. మన రాజ్యాంగం కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజన చేసింది. చట్టసభలకు ప్రత్యేక హక్కులుంటాయని, వాటి కార్యకలాపాల్లో లేదా నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోరాదని సభాధ్యక్షులు భావిస్తుంటారు. ముఖ్యంగా ఫిరాయింపులపై వచ్చే ఫిర్యాదుల్ని ఎటూ తేల్చకుండా వదిలేస్తూ తమను ప్రశ్నించరాదంటున్నారు. చిన్న చిన్న కారణాలకు కూడా విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయటం, బహిష్కరణ వేటు వేయటం వంటివి రివాజయ్యాయి. కేవలం పాలకపక్ష ప్రయోజనాలను నెరవేర్చటం కోసమే స్పీకర్లు ఇలా ఇష్టాను సారం ప్రవర్తిస్తున్నారు. నిజమే... రాజ్యాంగంలోని 212(1) అధికరణ ప్రకారం చట్టసభల కార్యకలా పాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణతో ఆ కార్యకలాపాల చెల్లుబాటును న్యాయ స్థానాల్లో సవాలు చేయటానికి వీల్లేదు. నిర్వహణ సంబంధమైన అంశాల్లో న్యాయస్థానాల జోక్యంనుంచి చట్టసభలకు ఇది రక్షణనిస్తుంది. అయితే ఆ కార్యకలాపాల్లో భాగంగా తీసుకునే నిర్ణయాల్లో రాజ్యాంగ విరుద్ధత కనబడినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందన్నది నిపుణుల వాదన. తాజా కేసులో జరిగింది ఇదే. సునీల్ కుమార్ సింగ్ పిటిషన్‌కు అసలు విచార ణార్హత లేదని, 212(1) అధికరణ న్యాయవ్యవస్థ జోక్యాన్నుంచి తమకు రక్షణనిస్తున్నదని శాసన మండలి తరఫు న్యాయవాది వాదించారు. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని అంగీకరించలేదు. చట్ట సభల కార్యకలాపాలు వేరు, అందులో తీసుకునే నిర్ణయాలు వేరు అని స్పష్టం చేసింది. చట్టసభల నిర్ణయాలు వ్యక్తుల ప్రాథమిక హక్కుల్ని ప్రభావితం చేసినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందని తెలిపింది. అంతేకాదు... సునీల్‌కుమార్ సింగ్‌ను బహిష్కరిస్తూ తీసు కున్న ఎథిక్స్ కమిటీ నిర్ణయం పాలనాపరమైన చర్యే తప్ప శాసనవ్యవస్థ కార్యకలాపంగా పరిగణించలేమని తేల్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభ నియంత పోకడలు పోకూడదు. మెజారిటీ ఉందన్న సాకుతో విపక్ష సభ్యుల గొంతు నొక్కడానికీ, వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించటానికీ ప్రయత్నించకూడదు. ఆ పరిస్థితులు తలెత్తితే న్యాయస్థానాలుమౌనంగా ఊరుకోబోవని తాజా తీర్పు తేటతెల్లం చేసింది. చట్టసభ కార్యకలాపాలు సాఫీగా సాగటానికి అనువైన నిబంధనలు రూపొందించుకొనేందుకు రాజ్యాంగంలోని 208వ అధికరణ అధికారమిస్తోంది. సభ క్రమశిక్షణగా నడవటానికి ఎలాంటి నిబంధనలుండాలో, వాటిని ఉల్లంఘించినప్పుడు ఏయే చర్యలు తీసుకోవాలో ఈ నిబంధనలు నిర్దే శిస్తాయి. అయితే నిబంధనల అమలు పర్యవేక్షణకు ఏర్పడిన కమిటీలు తీసుకునే నిర్ణయాలు పాలనాసంబంధ పరిధిలోకి వస్తాయని గుర్తించటం తప్పనిసరని తాజా తీర్పు చెబుతోంది. ఆ నిర్ణయాలకు మెజారిటీ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో దీనికి సంబంధం లేదు. ఒక చర్యకు ప్రతిగా తీసుకునే ఏ నిర్ణయమైనా హేతుబద్ధతకూ, తార్కికతకూ లోబడివుండటం అవసరం. పిచ్చుక పై బ్రహ్మాస్త్రం తరహాలో అధికారం ఉంది కదా అని ఏమైనా చేస్తామంటే ప్రజాస్వామ్యంలో చెల్లదు. చట్టసభలు ఇష్టానుసారం వ్యవహరించే రోజులు పోయాయి. సభానిర్వహణ సవ్యంగా జర గటం, క్రమశిక్షణ కట్టుతప్పకుండా చూడటం అవసరమే. కానీ అందుకోసం అమలుచేసే చర్యలు అతిగా ఉండకూడదు. సభ్యులు పరిధి మీరారని భావించినప్పుడు అభిశంసించడం, మందలించడం, నిర్దిష్ట కాలానికి సభనుంచి సస్పెండ్ చేయడంవంటి అవకాశాలున్నాయి. కానీ విచక్షణ మరిచి నేరుగా బహిష్కరణ వేటు వేయటం అతిగా వ్యవహరించటమే అవుతుంది. ఎథిక్స్ కమిటీల నిర్ణ యాలు పాలనానిర్వహణ కిందికే వస్తాయని, వాటిపై న్యాయసమీక్ష తప్పదని సుప్రీంకోర్టు నిర్ణయించటం హర్షించదగ్గది. నియంతృత్వ పోకడలు పోయే పాలకపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టు.

# నిస్వార్థ సేవకు ప్రతీక

పోలీసు పతాక దినోత్సవం పోలీసుల త్యాగాలను స్మరించుకోవడానికి, వారి సేవలను గౌరవించడానికి ఒక ముఖ్యమైన రోజు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో, ప్రజలను రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ క్రమంలో వారు అనేక సార్లు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతుంటారు. పోలీసు పతాక దినోత్సవం వారి ధైర్యసాహసాలకు, నిస్వార్థ సేవకు గుర్తుగా నిలుస్తుంది. నాటి కమ్యూనిస్టుల, రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి కేంద్ర బిందువై, విప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని, రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది, పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేత, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ 'గణపతి' జన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా 'వార్' కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించి, రైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని, 1977లో జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి, పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, తన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలు, ఎత్తుగడలు, ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో 'వార్' ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సాయుధ పోరాటమే ధ్యేయంగా, రాష్ట్రం లోనే ప్రప్రథమంగా 1985 జూలై 23న సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపి, బీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి, 1989 సెప్టెంబర్ 13న మందు పాతరలను పేల్చి 18 మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగా, పోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్, ఎన్ కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత సమస్యలు, సమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్ర మించింది. ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండా, ఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగి, పలు హత్యలు, దహనాలు, దగ్గాలు, కరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడి, తమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూ, పోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ 'భూపతి' నేతృత్వం లోని మల్యాల దళం 1990 ఆగస్టు 19న మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాఠా రవి, భూపతి భార్య లక్ష్మి, విలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క, సంధ్య, రాజయ్య అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్




కార్యకలాపాలు కనుమరుగు కాగా, 2000 సెప్టెంబర్ 20న మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది. అనంతర పరిణామాలలో అనూహ్యంగా 2002 జూలై 2వ తేదీన ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపై, కరుడు కట్టిన తీవ్రవాది, పోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శి, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలియాస్ 'పద్మక్క' తో బాటు లక్ష్యాన్ని ఛేదించడంలో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగర్, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది. ఆ తరువాత నాటి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అనుసరించిన కఠిన వైఖరి మూలంగా, నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ, పీపుల్స్ వార్ జగిత్యాల ఏరియా కమిటీ కార్యదర్శి గిరి రవీందర్ అలియాస్ 'జనార్ధన్' ఎదురు కాల్పుల మృతితో ఈప్రాంతంలో 'వార్' కార్యకలాపాలు అడ్డుకట్ట పడింది. ప్రప్రథమంగా పీపుల్స్ వార్ చేతిలో ధర్మపురి క్షేత్రంలో కాల్చి చంపబడిన సాయుధ కానిస్టే కోమల్ రెడ్డి, బట్టపెల్లి - పోతారం మధ్య పాతరలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులు శ్రీనివాస్, ప్రకాశ్, రాజయ్యలతో పాటు ధర్మపురి ప్రాంతంలో వార్ నక్సల్స్ చేతిలో హతమైన జోగినిపెల్లి వసంతరావు, కొండపల్లి జగన్నాథ రావు, పెద్దనవేని రాయమల్లు, రాగయ్య, బసవరాజు అంజయ్య, మహేశ్, ఉమాపతిరావు రామడుగు జనార్ధన్రా రావు, మూల సత్తయ్య, ఫహీం, సుంకసాని జలందర్ రావు, సుద్దాల వెంకటి, పొనగంటి ప్రభాకర్, షేక్ మహబూబ్ అలీ, కొండపెల్లి వాసుదేవరావు, బొడ్డు శంకరయ్య, గొల్లపెల్లి మండలంలో కందుకూరి శంకరయ్య, మూల జగన్, పబ్బనవేని రాజ కటారి సత్యనారాయణరావు, ముదాం ఆది రెడ్డి, మరియు సారంగాపూర్ మండల వాస్తవ్యు లైన గంగాధర సుధాకర్ రెడ్డి, నలిమల మల్లయ్య, లెక్కల గంగారెడ్డి, మడిగెల మాధవ రెడ్డి, వేల దేవరావు, అన్నమనేని మనోహర్రావు, కంకణ బాలయ్య, రామడుగు నర్సింగరావు, చంద్రశేఖర్రావు, బాలె చిరంజీవి, సబ్బ నర్సయ్య, నూతులు రాఘవరెడ్డి, పడిగల మాధవరెడ్డి, ఎడమల మాధవరెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, ఓల్లాల భూమయ్య తదితరులు తీవ్ర వాదుల చేతుల్లో ఆయువు తీరకమున్నే అస్తమించారు.

# ఋతువులు పూర్వాపరాలు

వివిధ కాలాలలో వాతావరణంలో ఏర్పడే మార్పులను బట్టి భారతా వనిలో సంవత్సరమును ఆరు ఋతువులుగా విభజించారు. రెండేసి నెలల చొప్పున వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం అని సంవత్సరకాలాన్ని ఆరు ఋతువులుగా విభజించారు. నిజానికి వేద వ్మాయంలో ప్రాచీనమైన ఋగ్వేదంలో ఆరు ఋతువుల ప్రస్తావన లేదు. ఋగ్వేదంలోని పదవ మండలం లోని పురుష సూక్తంలో ఋతువుల పేర్లు కనిపించే ఈ శ్లోకం చూడండి: "యత్ పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత, వసంతో అస్యాసీద్ ఆజ్యం గ్రీష్మ ఇధ్మః శరద్ హవి" (ఋగ్వేదం10. 90. 6). పురుషుడే హవిస్సుగా దేవతలు చేసే సమస్త సృష్టి అనే యజ్ఞంలో వసంతం ఆజ్యం అయితే, గ్రీష్మం ఇంధనం, శరత్తు హవి. వసంతం, గ్రీష్మం, శరత్తు ఈ మూడు ఋతువుల పేర్లు తప్ప ఋగ్వేదంలో ఇతర ఋతువుల ప్రస్తావన కనిపించదు. కృష్ణ యజుర్వేదంలో కనిపించే ఈ కింది శ్లోకంలో పంచభూతాలవలే సంవత్సరంలో ఋతువులు కూడా అయిదు అన్న వివరణ కనిపిస్తుంది. "పంచ వా ఋతవః సంవత్సరస్ ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠంతి" (యజుర్వేద 7. 3. 8). కృష్ణ యజుర్వేదానికే సంబంధించిన తైత్తిరీయ బ్రాహ్మణంలో అయిదు ఋతువుల వివరాలతో సంవత్సరాన్ని పక్షితో పోల్చుతూ చేసిన ఈ అందమైన వర్ణన ఉంది: "తస్య తే వసంతః శిరఃబీ గ్రీష్మో దక్షిణః పక్షః ? వర్షాః పుచ్ఛంబీ శరద్ ఉత్తరః పక్షఃబీ హేమంతో మధ్యం"? (తై. బ్రా. 3. 10. 4. 1). సంవత్సర మనే పక్షికి వసంతం శిరస్సు అయితే, గ్రీష్మం కుడి రెక్కబీ వర్షం తోకబీ శరత్తు ఎడమ రెక్కబీ హేమంతం మధ్యభాగం. అంటే, ఋగ్వేదలోని మూడు ఋతువులకు వర్ష ఋతువు, హేమంత ఋతువు ఈ కాలానికి జత చేయ బడ్డాయి. ఆరు ఋతువుల ప్రస్తావన మనకు తెలిసినంత వరకూ తైత్తిరీయ సంహితంలో (తైత్తిరీయ సంహితం, తైత్తిరీయ బ్రాహ్మణం తరువాతి కాలంలో వెలువడింది) మొదటి సారి కనిపిస్తుంది. "మధుశ్చ మాధవశ్చ వాసంతికా వృతూ శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మా వృతూ నభశ్చ నభస్యశ్చ వార్షికా వృతూ ఇషశ్చోర్జశ్చ శారదా వృతూ సహశ్చ సహస్యశ్చ హైమంతికా వృతూ తపశ్చ తపస్యశ్చ శైశిరా వృతూ" (తైత్తిరీయ సంహత 4-4-11). మధు మాధవ మాసాలు వసంత ఋతువు. శుక్రము శుచి మాసాలు గ్రీష్మర్తువు. నభము, నభస్యము, వర్షర్తువు, ఇషము, ఊర్జము శరదృతువు. సహము, సహస్యము హైమంతిక ఋతువు. తపము, తపస్యము శైశిర ఋతువు. మనం ఇప్పుడు చెప్పుకొనే చైత్రం, వైశాఖం అన్న 12



మాసాల పేర్లు అప్పటికింకా ప్రాచుర్యంలోకి రాలేదు. వాటికి మారుగా, మధు, మాధవ, శుక్ర, శుచి, ఇషము, ఊర్జ, సహ, సహస్య, తప, తపస్య అన్న పేర్లు ఇక్కడ కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాడే చైత్రం, వైశాఖం అన్న పేర్లు నక్షత్రాలకు సంబంధించినవి. నక్షత్రాల ఆధారంగా చంద్రుని గమనాన్ని పరిశీలిస్తే చంద్రుడు ఒక నక్షత్ర కూటమి నుండి బయలు దేరి మళ్ళీ అదే నక్షత్ర కూటమిని చేరుకోవ డానికి దాదాపు 27రోజులు పడుతుందని తెలుస్తుంది. దీన్ని నాక్షత్రిక మాసం అంటారు. ఈ 27 రోజుల్లో చంద్రుడు దాటే ఒక్కొక్క నక్షత్ర కూటమికి ఒక్కో పేరు చొప్పున అశ్వని, భరణి మొదలైన 27 నక్షత్రాల పేర్లు ఏర్పాటు చేసారు. ఆపైన, ప్రతి మాసంలో నిండు పున్నమ నాడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రపు వృద్ధి రూపమే ఆ మాసానికి పేరుగా ఇవ్వడం మొదలు పెట్టారు. ఆ రకంగా చిత్త నక్షత్రంలో పౌర్ణమి వస్తే ఆ మాసం చైత్ర మాసంగా, అలాగే, విశాఖ నక్షత్రంలో పౌర్ణమి వస్తే వైశాఖంగా పిలువ బడింది. ఇదే విధంగా సూర్యునికి సంబంధించిన సంవత్సర కాలాన్ని 27 భాగాలుగా విభజన చేసి వాటిని కార్తెలు అని అన్నారు. ఒక్కో నక్షత్ర కూటమిలో సూర్యుడు దాదాపు 2 వారాల పాటు ఉంటాడు కాబట్టి ఒక్కో కార్తె సుమారుగా 13 రోజులు ఉంటుంది. అశ్వని కార్తె మొదలు రేవతీ కార్తె వరకూ సాగే ఈ కార్తెల విభజన వ్యవసాయ దారులకు చాలా ఉపయోగకరం. భారత దేశంలో ఆచరణలో ఉన్నవి ఆరు ఋతువులు. వసంత ఋతువు: చైత్రం, వైశాఖం సుమారు 20-30 డిగ్రీల ఉష్ణోగ్రతబీ చెట్లు చిగురించి పూవులు పూ స్తాయి. వివాహాల కాలం ,ఉగాది, శ్రీరామ నవమి, వైశాఖి, హనుమజ్జయంతిబీ గ్రీష్మ ఋతువు: జ్యేష్టం, ఆషాఢం బాగా వేడిగా ఉండి 40 డిగ్రీల ఉష్ణోగ్రత, ఎండలు మెండుగా ఉంటాయి. వట పూర్ణిమ, రథాయాత్ర, గురు పూర్ణిమబీ వర్ష ఋతువు: శ్రావణం, భాద్రపదం చాలా వేడిగా ఉండి అత్యధిక తేమ కలిగి భారీ వర్షాలు కురుస్తాయి. రక్షా బంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి,వినాయక చవితి, ???. శరదృతువు: ఆశ్వయుజం, కార్తీకం. తక్కువ ఉష్ణోగ్రత, దసరా నవరాత్రి, విజయ దశమి, దీపావళి, శరద్ పూర్ణిమ బిహు, కార్తీక పౌర్ణమిబీ హేమంత ఋతువు: మార్గశిరం, పుష్యం. చాలా తక్కువ ఉష్ణోగ్రతలు (20-25) మంచు కురిసి, చల్లగా నుండు కాలము. పంటలు కోతల కాలం. భోగి, సంక్రాంతి, కనుమబీ శిశిర ఋతువు: మాఘం, ఫాల్గుణం, బాగా చల్లని ఉష్ణోగ్రతలు, 10 డిగ్రీల కంటె తక్కువ, ఆకురాల్చు కాలం, ఉగాది, వసంత పంచమి, రథసప్తమి/మకర సంక్రాంతి, శివరాత్రి, హోలీ... భారతీయ పురాణాలలో, శరదృతువు సరస్వతి దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించ బడుతుంది, దీనిని "శరదృతువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. అలంకార శాస్త్రం నిర్దేశించిన అష్టాదశ వర్ణనల్లో ఋతు వర్ణన ప్రధానమైనది కాబట్టి మన తెలుగు కావ్యాలలో కూడా సాంప్రదాయికంగా ఈ ఆరు ఋతువుల వర్ణనే కనిపిస్తుంది.



## హైదరాబాద్‌లో నెలకు రూ. 2.8 కోట్ల అద్దె..
## రూ. 16.8 కోట్ల అడ్వాన్స్.. ఫేస్‌బుక్ అదిరిపోయే డీల్..!

దేశంలో రియల్ ఎస్టేట్ రంగం.. కొవిడ్ తర్వాత గతేడాది నుంచే భారీగా పుంజుకుంది. ఎక్కడ చూసినా భూములు, ఫ్లాట్లు, ఆఫీసుల ధరలు పెరిగినా డీల్స్ కూడా జరుగుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో హైదరాబాద్ కూడా టాప్ సిటీస్‌కు పోటీనిస్తుంది. ఇప్పుడు ఇక్కడ ఫేస్‌బుక్.. తన ఆఫీస్ స్పేస్ లీజింగ్ డీల్‌ను పునరుద్ధరించుకుంది. నెలకు రూ. 2.8 కోట్లు చెల్లించేలా ఒప్పందం జరిగింది. ప్రముఖ సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం ఫేస్‌బుక్ (ఇప్పుడు మాతృసంస్థ మెటా) కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతంలో ఆఫీస్ స్పేస్ ఉండగా.. గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరో ఐదేళ్లు పొడిగించుకుంది. మొత్తం ఇక్కడ ఒక కమర్షియల్ టవర్‌లో.. 3,67,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫేస్‌బుక్ కార్యాలయం ఉంది. దీని కోసం కొత్తగా రెండు లీజింగ్ ఒప్పందాలు జరిగాయి. ఇందులో భాగంగా.. ఫేస్‌బుక్ ఇప్పుడు నెలకు రూ. 2.8 కోట్ల అద్దె చెల్లించేలా అగ్రిమెంట్ జరిగింది. ఇది మొత్తం ఐదేళ్ల కాలానికి గానూ రూ. 170 కోట్లుగా ఉండనుంది. 2026 జనవరి నుంచి ప్రతి ఏటా అద్దె 15 శాతం పెరుగుతుందని ఒప్పందంలో ఉంది. ఈ డీల్ పునరుద్ధరణలో భాగంగా.. ఫేస్‌బుక్ దాదాపు 6 నెలల అద్దెకు సమానమైన రూ. 16.8 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్ (అడ్వాన్స్) కింద చెల్లించింది. %=ఫ్గీ%, రియాల్టీ డెవలపర్ మై హోం గ్రూప్ జాయింట్ వెంచర్ అయిన స్కై వ్యూ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఈ ఫేస్‌బుక్ కార్యాలయ స్థలం ఉంది.రెండు వేర్వేరు డీల్స్‌లో భాగంగా ఒకటి ఏప్రిల్‌లోనే ముగిసిపోయింది. మరొకటి ఈ నెల ప్రారంభంలో ఖరారైంది. ఈ మేరకు సదరు డాక్యుమెంట్స్‌ను.. ప్రముఖ రియాల్టీ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ చూయించింది. పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో ఆఫీసుల్ని తెరుస్తున్న వేళ.. ఫేస్‌బుక్ తన ఆఫీస్ స్పేస్ లీజింగ్ గడువును పొడిగించుకోవడం విశేషం. రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కూడా హైదరాబాద్ నగరంలో ఫుల్ డిమాండ్ ఉంది. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలు కూడా ఇటీవల ఇక్కడ తమ శాఖల్ని ఓపెన్ చేస్తున్నాయని చెప్పొచ్చు. హైదరాబాద్ ఇటీవలి కాలంలో ఐటీ హబ్‌గా బెంగళూరుకు గట్టి పోటీనిస్తుంది. ఇక్కడ హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు ఐటీ, ఆర్థిక సేవలకు నెలవు. ఆఫీస్ స్పేస్ కూడా.. సాధారణంగా హైటెక్ సిటీలో సగటున అద్దెలు 2023లో నెలకు రూ. 27,500 గా ఉండగా.. 2019లో ఇది రూ. 23 వేలుగా ఉండేది. ఇలా క్రమంగా పెరుగుకుంటూ వస్తుందన్నమాట. అనరాక్ డేటా ప్రకారం.. కొండాపూర్‌లో 2019-23 మధ్యలో అద్దెలు 19 శాతం పెరిగాయి. గచ్చిబౌలిలో 20 శాతం పెరిగాయి. ఇక ఈ ఏడాది ఆగస్టులోనే ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కూడా హైదరాబాద్‌లోని తన ఆఫీస్ స్పేస్ డీల్ పునరుద్ధరణ చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ నెలకు రూ. 2 కోట్ల రెంట్ చెల్లించేలా డీల్ కుదిరింది

### నిండా ముంచిన మ్యూచువల్ ఫండ్స్ ఇవే..
## ఏకంగా 20 శాతం మేర నష్టాలు!

హైరిటర్న్స్ పొందవచ్చనే రిస్క్ తీసుకుని చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, ఈ 2024 ఏడాది ఓసారి పరిశీలిస్తే కొన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ఇన్వెస్టర్లను నిండా ముంచేశాయి. ఈ ఏడాది ఏకంగా 20 శాతానికిపైగా నష్టాలను మిగిల్చాయి. మరి ఆ స్కీమ్స్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం .ఇటీవలి కాలంలో చాలా రకాల మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ హైటర్న్స్ అందించాయి. దీంతో ప్రతి నెల వేల కోట్ల రూపాయలు మ్యూచువల్ ఫండ్లలోకి వస్తున్నాయి. అయితే, ప్రతి స్కీమ్ హైరిటర్న్స్ ఇస్తాయని నమ్మితే నష్టపోవాల్సి వస్తుంది. కొన్ని పథకాలు నెగెటివ్ రిటర్న్స్ సైతం అందించాయి. ఈ ఏడాది 2024లో ఇన్వెస్టర్లను కొన్ని ఫండ్స్ నిండా ముంచేశాయి. నష్టాలు మిగిల్చాయి. 2024లో మొత్తం 425 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ అందుబాటులో ఉండగా అందులో 34 స్కీమ్స్ నెగెటివ్ రిటర్నులు అందించాయి. సగటున 20 శాతం మేర పెట్టుబడులు నష్టపోవాల్సి వచ్చింది. కొన్ని పాపులర్ ఫండ్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.2024లో అత్యధికంగా నష్టపోయిన ఈక్విటీ స్కీమ్‌గా క్వాంట్ పీఎస్యూ ఫండ్ నిలిచింది. సిప్ ద్వారా నెల నెలా పెట్టుబడి పెట్టిన వారికి 20.28 శాతం మేర నష్టాలు వచ్చాయి. జనవరి 1, 2024 నుంచి ఈ స్కీమ్ లో నెలకు రూ.10 వేలతో ఎస్ఐపీ ప్రారంభిస్తే ఇప్పుడు ఆ విలువ రూ. 90,763 మాత్రమే. ఆ తర్వాత క్వాంట్ ఈఎల్ఎస్ ట్యాక్స్ సేవర్ ఫండ్ 11.88 శాతం నష్టపోయింది. ఈ ఫండ్‌లో రూ. 10 వేల




పెట్టుబడి రూ. 1,12,469గా ఉంటుంది. ఆ తర్వాత ఆదిత్య బిర్లా ఎస్ఎల్ పీఎస్యూ ఈక్విటీ ఫండ్ 11.13 శాతం మేర నష్టపోయింది. జనవరి 1, 2024 నుంచి నెలకు రూ. 10 వేల జమ చేస్తూ వచ్చినట్లయితే ఆ విలువ ఇప్పుడు రూ. 1,12,955 మాత్రంగానే ఉండేది.

క్వాంట్ కన్సంప్షన్ ఫండ్ 2024లో ఇప్పటి వరకు 9.66 శాతం నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ క్వాంటమెంటల్ ఫండ్ 9.61 శాతం మేర నెగెటివ్ రిటర్న్స్ ఇచ్చింది.

క్వాంట్ ఫ్లెక్సి క్యాప్ ఫండ్ 8.36 శాతం మేర నష్టపోయింది.

క్వాంట్ బీఎఫ్ఎస్ఐ ఫండ్ 7.72 శాతం మేర నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ యాక్టివ్ ఫండ్ ఈ ఏడాదిలో 7.43 శాతం నష్టపోయింది.

క్వాంట్ ఫోకస్డ్ ఫండ్ 6.39 శాతం మేర తగ్గింది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ 5.44 శాతం పడిపోయింది.

క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ 4.54 శాతం మేర తగ్గింది.

యూటీఐ ట్రాన్స్ పోర్టేషన్ లాజిస్టిక్స్ ఫండ్ 4.05 శాతం నష్టపోయింది.

క్వాంట్ లార్జ్ క్యాప్ ఫండ్ 3.74 శాతం నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ మొమెంటం ఫండ్ 3.35 శాతం నష్టపోయింది.

ఎస్బీఐ ఈక్విటీ మినిమం వేరియన్స్ ఫండ్ 3.06 శాతం నష్టాలు ఇచ్చింది.

హెచ్డీఎఫ్సీ ఎంఎన్‌ఎసీ ఫండ్ 1.51 శాతం మేర పడిపోయింది.

టౌరస్ మిడ్ క్యాప్ ఫండ్ 1.45 శాతం నష్టాలు ఇచ్చింది.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ పీఎస్యూ ఈక్విటీ ఫండ్ 0.86 శాతం మేర పడిపోయింది.

ఎస్బీఐ పీఎస్యూ ఫండ్ 0.67 శాతం తగ్గింది


క్వాంట్ బిజినెస్ సైకిల్ ఫండ్ 0.66 శాతం నష్టాలు ఇచ్చింది.

## ఆ ఎస్‌బీఐ స్కీమ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు బంద్..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఆ స్కీమ్‌లో కొత్తగా చేరేందుకు అవకాశం లేదు. ఇంటర్నేషనల్ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేసినట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అందుకు గల కారణాలను వెల్లడించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.ఇటీవలి కాలంలో ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈక్విటీల్లోనూ కొన్ని స్కీమ్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అలాంటి వాటిల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన పలు స్కీమ్స్ ఉన్నాయని చెప్పవచ్చు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ నుంచి ఇంటర్నేషనల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. తమ ఏఎంసీ నుంచి వచ్చిన ఇంటర్నేషనల్ ఫండ్స్‌లోని ఓ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది.అంటే ఇకపై ఆ ఫండ్‌లో కొత్తగా ఇన్వెస్ట్ చేసేందుకు ఉండదు. ఇప్పటికే సబ్‌స్క్రైబ్ చేసుకున్న వారికి మాత్రమే ఫండ్ నిర్వహణ ఉంటుంది. అదే ఎస్‌బీఐ ఇంటర్నేషనల్ యాక్సెస్ యూఎస్ ఈక్విటీ ఫండ్ ఆఫ్ ఫండ్. ఈ ఫండ్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆగిపోయాయి. అందుకు ప్రధాన కారణం ఉంది. ఇప్పటికే ఈ పథకంలో పరిమితి మేర పెట్టుబడులు వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ దాటకూడదనే ఉద్దేశంతోనే కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆపేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది.ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసు ద్వారా ఈ విషయాన్ని తెలియజేసినట్లు ఎస్‌బీఐ ఫండ్ హౌస్ తెలిపింది. డిసెంబర్ 27, 2024 నుంచే కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపింది. లంప్‌సమ్ పెట్టుబడుల ద్వారా సబ్‌స్క్రిప్షన్లు (అదనపు కొనుగోళ్లు, స్విచ్ ఇన్స్ సహా), ఐడీసీడబ్ల్యూ బదిలీ కోసం సిప్, ఎస్‌టీపీ ద్వారా కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేయబడతాయని నోటీసులో పేర్కొంది. డిసెంబర్ 26వ తేదీ కట్ ఆఫ్ టైమ్ తర్వాతనే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చేస్తాయని గుర్తు చేసింది. %హూ్రూ, ్రూ, ×ణజఔ% బదిలీ వంటి ప్రస్తుత సిస్టమాటిక్ రిజిస్ట్రేషన్లు తదుపరి నోటీసు వచ్చే వరకు పథకం కింద కొనసాగుతాయని పేర్కొంది. అలాగే స్కీమ్ పరిధిలో జరిగే బదిలీలు కొత్త రూల్స్ వర్తించవని తెలిపింది. అలాగే ఇతర షరతులు, నిబంధనలు ఏమీ మారవని స్పష్టం చేసింది.





## పొరపాటున రాంగ్ నంబర్‌కు యూపీఐ పేమెంట్ చేశారా? నో టెన్షన్.. 48 గంటల్లోనే ఇలా!




ప్రస్తుత డిజిటల్ యుగంలో క్యాష్ ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందులో యూపీఐ ఒక విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. అయితే పేమెంట్స్ చేసే సమయంలో మనం పొరపాటున ఎప్పుడైనా రాంగ్ నంబర్‌కు డబ్బులు పంపించే ప్రమాదం ఉండొచ్చు. ఎప్పుడైనా గతంలో అయినా చేసుండొచ్చు. ఇలాంటప్పుడు ఈ డబ్బుల్ని తిరిగి పొందేందుకు కూడా వెసులుబాట్లు ఉన్నాయి. అవేంటో చూద్దాం.మనకు ఈ యుగంలో లావాదేవీలు అంటే వెంటనే గుర్తొచ్చేది యూపీఐ పేమెంట్ సదుపాయం. డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి ఇదొక విప్లవం తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఇప్పుడంతా యూపీఐ ట్రాన్సాక్షన్స్‌దే హవా. యూపీఐ ట్రాన్సాక్షన్స్.. ఎక్కువగా గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటీఎం, %దీఎ×వీ% వంటి యాప్స్ వేదికగా జరుగుతున్నాయి. ఇక్కడ యూపీఐ ఐడీ, మొబైల్ నంబర్, క్యూఆర్ కోడ్ స్కాన్.. ఇలా దేనితో అయినా పేమెంట్స్ చేసే సదుపాయం ఉండటంతో ఎక్కువ మంది దీనిపైపు మొగ్గు చూపుతున్నారని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని సార్లు పొరపాటున రాంగ్ నంబర్ ఎంటర్ చేసే ప్రమాదం ఉంది. అలా వేరే నంబర్‌కు డబ్బులు పంపుతుంటాం. మళ్లీ ఆ డబ్బును ఎలా రాబట్టాలో తెలియక తికమకపడిపోతుంటాం. అయితే ఆ డబ్బు తిరిగి పొందేందుకు కొన్ని మార్గాలుంటాయి.ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి.. పూర్తి వివరాల్ని భద్రపరుచుకోవాలి. యూపీఐ ఐడీ, లావాదేవీ ఐడీ, ట్రాన్సాక్షన్ చేసిన తేదీ, అమౌంట్ వివరాల్ని జాగ్రత్త పర్చుకోవాలి. ఇంకా యాప్ నుంచి డబ్బు పంపించిన డీటెయిల్స్ స్క్రీన్ షాట్ తీసుకోవడం మంచిది.మీరు ఏ యాప్ నుంచి పేమెంట్ చేశారో.. దాని కస్టమర్ కేర్‌ను సంప్రదించి వెంటనే విషయం తెలియజేయండి. ఏ యాప్ అయినా.. వినియోగదారుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ నిర్వహిస్తుంది. వారికి సాక్ష్యాలు చూపిస్తే.. రీఫండ్ ప్రాసెస్ గురించి మీకు సమాచారం ఇస్తారు.అప్పుడు యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ నుంచి మీకు సరైన సాయం అందకుంటే.. పోర్టల్‌లో నేరుగా కంప్లైంట్ చేయొచ్చు. అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లి.. ఎడమవైపు కనిపించే యూపీఐ సెక్షన్లో డిస్ప్యూట్ రిడ్రెసల్ మెకానిజం ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత కనిపించే.. కంప్లైంట్ సెక్షన్లో మీ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించిన వివరాలు ఎంటర్ చేయగానే ఫిర్యాదును స్వీకరిస్తుంది. అప్పుడు మీ డబ్బు తిరిగి రప్పించేందుకు వీళ్లు సాయం చేస్తారు.ట్రాన్సాక్షన్‌కు సంబంధించిన విషయాన్ని మీ బ్యాంకులో తెలియజేసి సాయం కోరవచ్చు. బ్యాంకు అడిగే అన్ని డీటెయిల్స్, డాక్యుమెంట్స్ అందించగానే రీఫండ్ కోసం ఛార్జ్ బ్యాక్ ప్రక్రియ మొదలుపెడతారు.

### మీ మెయిల్‌కే కొత్త 'పాన్ కార్డ్'..
## డౌన్‌లోడ్ చేసుకుంటున్నారా? ఒక్కక్షణం ఇది చదవండి!




కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు జారీ చేస్తోంది. ఈ క్రమంలో మెయిల్‌కో ఇ-పాన్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోండి అంటూ లింకులు వస్తున్నాయి. మరి మీకూ వచ్చిందా? ఆ లింకుల ద్వారా పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అయితే, ఈ కథనం చదివి ఆ తర్వాత నిర్ణయం తీసుకోండి. కేంద్ర ప్రభుత్వం ట్యాక్స్ పేయర్లకు సేవలను మరింత సులక్షతరం చేసేందుకు పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. క్యూఆర్ కోడ్ ఉండే పాన్ కార్డులను జారీ చేస్తోంది. భౌతిక కార్డులతో పాటు డిజిటల్ రూపంలోనూ పాన్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే పాత పాన్ కార్డులు రద్దు అవుతాయా? కొత్త వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలా? లేదా? పాత కార్డులు ఉన్న వారికి కొత్త కార్డులు నేరుగా ఇస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అయోమయ పరిస్థితులను అదునుగా తీసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. తాజాగా ఇ- పాన్ కార్డు డౌన్‌లోడ్ పేరిత కొత్త తరహా మోసానికి తెరలేపారు.మీ కొత్త పాన్ కార్డును సులభంగా డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. అందులో ఉన్న లింక్ క్లిక్ చేస్తే నేరుగా డౌన్‌లోడ్ అయిపోతుందని సూచిస్తున్నారు. ఎలాగు కేంద్రం క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు అంటుంది కాబట్టి మనకు సైతం ప్రభుత్వమే పంపి ఉంటుందని భావించే అవకాశం ఉంది. దీంతో ఏం ఆలోచించకుండా లింకులు క్లిక్ చేస్తున్నారు. అయితే, ఆ లింకులు క్లిక్ చేస్తే మీ ఖాతా ఖాళీ కావడం ఖాయం. అలాంటి లింకులను క్లిక్ చేయొద్దని, అవన్నీ మోసపూరిత లింకులుగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది.ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పేరుతో ఈ ఇ-మెయిల్స్ వస్తుండడం, అందులో డౌన్‌లోడ్ ప్రాసెస్ స్టెప్ బై స్టెప్ చెప్తామని పేర్కొనడంతో చాలా మంది నమ్మి మోసపోతున్నారు. అలాంటి ఇ-మెయిల్స్ మీకూ వస్తే లింక్స్ క్లిక్ చేయొద్దు. ఆదాయపు పన్ను విభాగం పేరుతో మీ దగ్గరి నుంచి యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్స్ దొంగలించి ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉంటుంది. పిన్, పాస్వర్డ్స్ వంటివి వ్యక్తిగత ఇ-మెయిల్స్ ద్వారా ఇవ్వాలని ఆదాయపు పన్ను విభాగం ఎప్పుడూ కోరదు.ఇలాంటి ఇ-మెయిల్స్ వచ్చినప్పుడు ఎలా జాగ్రత్తపడాలే ఐటీ శాఖ సైతం పలు సూచనలు చేసింది. ఫిషింగ్ ఇ-మెయిల్స్ వస్తే వాటికి స్పందించవద్దని సూచించింది. అందులోని ఉండే లింకులను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని కోరింది. పొరపాటున చేసినా మీ వ్యక్తిగత సమాచారం ఎంటర్ చేయొద్దని సూచించింది. ఇ-మెలియ్స్, కాల్స్, ఎస్ఎంఎస్ ఇలా ఏ విషయానికి స్పందించవద్దని, ఆర్థిక, వ్యక్తిగత విషయాల వంటి సమాచారం పంచుకోవద్దని హెచ్చరించంది.




### మధ్య తరగతికి బిగ్ రిలీఫ్..
## రూ.15 లక్షల వరకు పన్ను తగ్గింపు..!

మధ్య తరగతి ప్రజలకు బిగ్ రిలీఫ్ అందించే ఆలోచనలో ఉంది కేంద్రం. ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించాలనే చూస్తోంది. రూ.15 లక్షల వరకు ఆదాయం గల వారికి పన్ను రేట్లను తగ్గించాలనే ఆలోచన చేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. వినియోగాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది. ఆ వివరాలు తెలుసుకుందాం.2025, ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశ పెట్టబోయే వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు పన్ను భారం తగ్గించాలనే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పిస్తూ మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయాలు ఉండనున్నాయని పేర్కొంది. ఇందులో భాగంగా రూ.15 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం గల వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ భారాన్ని తగ్గించాలని చూస్తున్నట్లు కేంద్రంలోని ఇద్దరు ఉన్నతాధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉన్నట్లు తెలిపింది.రూ. 3 లక్షల నుంచి రూ. 15 లక్షలలోపు ఆదాయం ఉన్న వారికి ప్రస్తుతం 5- 20 శాతం ఇన్‌కమ్ ట్యాక్స్ రేట్లు వర్తిస్తున్నాయి. ఒక వేళ ఈ పన్ను రేట్లను మరింత తగ్గిస్తే లక్షలాది మందికి భారం తగ్గనుంది. అయితే రూ.15 లక్షల వరకు పన్ను రేట్లలో ఎంత తగ్గిస్తారనే విషయంపై స్పష్టత లేదని రాయిటర్స్ పేర్కొంది. యూనియన్ బడ్జెట్ ప్రకటనలోనే ఈ అంశంపై పూర్తి క్లారిటీ రావచ్చని తెలిపింది. ఇక రూ.15 లక్షలు ఆపైన ఆదాయం గల ఉన్నత వర్గాలపై పన్ను 30 శాతంగా ఉంది. అది అలాగే కొనసాగించవచ్చని తెలుస్తోంది.ప్రస్తుత దేశ ఆర్థిక వృద్ధి మందగమనంలో పయనిస్తోంది. నగరాలు, పట్టణాల్లో వినియోగం తగ్గిపోయి ఆందోళన కలిగించే స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో పన్నుల భారాన్ని తగ్గిస్తే ప్రజల చేతుల్లోకి ఎక్కువ డబ్బులు చేరి వినియోగానికి బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పన్ను భారం తగ్గితే మధ్య తరగతి ప్రజల వినియోగం పెరగవచ్చని అంచనా. అయితే పన్ను రేట్ల తగ్గింపు అంశంపై ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కొద్ది రోజుల క్రితం ప్రధాని మోదీతో సమావేశమైన ఆర్థిక వేత్తలు సైతం పన్ను రేట్లు తగ్గించాలని కోరినట్లు సమాచారం. పన్ను మినహాయింపులు సైతం మరింత ఎక్కువగా కల్పించాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో బడ్జెట్ వరకు వేచి చూడాల్సిందే.ప్రస్తుతం మన దేశంలో రెండు పన్ను విధానాలు ఉన్నాయి. పాత పన్ను విధానంలో వివిధ పెట్టుబడులు, ఖర్చులపై మినహాయింపులు పొందవచ్చు. ఇక 2020లో తెచ్చిన కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పెట్టుబడులపై మినహాయింలు కల్పించలేదు. ఈ క్రమంలో కొత్త పన్ను విధానంలోనూ పన్ను మినహాయింపులు ఇవ్వాలని ట్యాక్స్ పేయర్లు కోరుతున్నారు. చాలా కాలంగా ఈ డిమాండ్ వినిపిస్తోంది.

పాత పన్ను విధానంలో పన్ను రేట్లు..

రూ. 2,50,000 వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను లేదు. రూ. 2.5- 5 లక్షల వరకు 5 శాతం, రూ. 5- 10 లక్షల వరకు 20 శాతం, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. అయితే పాత పన్ను విధానంలో వివిధ పెట్టుబడులు, ఇన్సూరెన్స్ వంటివాటిపై మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు.

కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు

రూ. 3 లక్షల వరకు పన్ను ఉండదు. రూ. 3- 7 లక్షల వరకు 5 శాతం పన్ను పడుతుంది. రూ. 7- 10 లక్షల వరకు 10 శాతం, రూ. 10- 12 లక్షల వరకు 15 శాతం, రూ. 12- 15 లక్షల వరకు 20 శాతం, రూ. 15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లయితే 30 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో మధ్యతరగతి వారు ఈ విధానాన్నే ఎంపిక చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇందులోనూ ట్యాక్స్ మినహాయింపులు కల్పించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 05 - 04 - 2025






# ‘హారర్’ సినిమా సూపర్‌హిట్..

# పార్ట్-3 కోసం లైన్ క్లియర్

కోలీవుడ్ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తుకు గుర్తింపు తెచ్చిపెట్టిన చిత్రం ‘డీమాంటీ కాలనీ’ తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి గుర్తింపు దక్కింది. అరుళ్ నిధి కథానాయకుడిగా నటించిన ఈ హారర్ కథా చిత్రం 2015లో విడుదలై అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో అజయ్ జ్ఞానముత్తు 9 ఏళ్ల తర్వాత డీమాంటీ కాలనీకి సీక్వెల్ చేశారు. ఇందులోనూ నటుడు అరుళ్ నిధినే కథానాయకుడిగా నటించారు. ఆయనకు జంటగా నటి ప్రియా భవానీ శంకర్ నటించారు. అరుణ్ పాండ్యన్, నటి మీనాక్షి గోవింరాజన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. పార్టు 1 కంటే మరింత భారీ బడ్జెట్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ చిత్రం గత ఏడాది తెరపైకి వచ్చి సూపర్ హిట్ అయ్యింది.కాగా ఈ చిత్రానికి పార్టు -3 ఉంటుందని చివరిలో లీడ్ ఇచ్చారు. దీంతో డీమాంటీ కాలనీ సీక్వెల్ గురించి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. దీంతో ఆ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం డిమాంటీ కాలనీ %-%3 చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇందులోనూ అరుళ్ నిధినే హీరోగా నటించనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.

# హీరోకి సక్సెస్ లేకుంటే ఇబ్బందులు తప్పవు



ఏ హీరోకైనా సక్సెస్, ఒక మార్కెట్ ఉండాలి. లేకుంటా ఆయన సినిమాల రిలీజ్ లకు ఇబ్బందులు తప్పవు. ఆరేళ్ల క్రితం నా సినిమాలు సరిగా ఆడకపోవడం వల్ల అప్పుడు నటించిన 28 డిగ్రీ మూవీకి బిజినెస్ జరగలేదు. ప్పటికి థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇంతగా లేవు. ఇది లవ్ అండ్ థ్రిల్లర్ కాబట్టి సినిమా ఎవరికి చూపించినా కొన్ని ఛేంజెస్ చెప్పేవారు. సినిమాలో అది మార్చు ఇది మార్చు అని డైరెక్టర్ గారిని చాలా ఇబ్బంది పెట్టారు. ఓటీటీల్లో కూడా సరైన ఆఫర్స్ రాలేదు.పొలిమేర సక్సెస్ తర్వాత ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి గారు 28 డిగ్రీ సినిమా చూసి ఇంత మంచి ఎమోషన్, డ్రామా ఉన్న సినిమాను ఎందుకు రిలీజ్ చేయలేదు, నేను రిలీజ్ చేస్తా అని ముందుకొచ్చారు. 28 డిగ్రీ థియేటర్ లోనే కాదు రేపు టీవీ, ఓటీటీ ఏ వేదిక మీద రిలీజైనా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది’ అన్నారు యంగ్ హీరో నవీన్ చంద్ర అన్నారు. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 28 డిగ్రీ ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు “పొలిమేర” ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్. ‘28 డిగ్రీ చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ నెల 4న థియేటర్స్‌లో విడుదల ?కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో నవీన్‌చంద్ర మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్ లో ఉండగా డా. అనిల్ విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్ గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్ లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్ స్టోరీ మూవీస్ లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. “28లీ%జ%” సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది. 28 డిగ్రీ సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్ లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్ గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్ గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్ లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్ గా మలిచారు మా డైరక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్స్ చాలా డీటెయిల్డ్ గా రాశారు. కోవిడ్ తర్వాత థ్రిల్లర్స్, యాక్షన్ మూవీస్ ఎక్కువయ్యాయి. మూవీస్ లో హింస పెరిగింది. సొసైటీలో కూడా హింస పెరిగింది. ఎక్కడ చూసినా క్రైమ్ న్యూస్ వింటూనే ఉన్నాం. సినిమాల్లోనూ అలాంటి క్రైమ్స్ చూసేందుకు ప్రేక్షకులు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నేను హీరోగా చేసే సినిమాలకు ప్రొడక్షన్ సైడ్ స్ట్రాంగ్ గా ఉన్నారా లేదా అని చూసుకుంటున్నాను. క్యారెక్టర్స్ చేస్తే అది లైఫ్ లీడ్ చేయడానికి, కొంత డబ్బు సంపాదించడానికి, నా క్రాఫ్ట్ ను కెరీర్ ను లైఫ్ ను బ్యాలెన్స్ చేసుకుంటూ చేస్తున్నా. అరవింద సమేత వీర రాఘవలో నేను చేసిన క్యారెక్టర్ కు చాలా మంచి పేరొచ్చింది. నా కెరీర్ కు టర్నింగ్ పాయింట్ అయ్యింది. ఇప్పుడు అదే బ్యానర్ లో రవితేజ హీరోగా నటిస్తున్న మాస్ జాతర చిత్రంలో ఓ సరికొత్త క్యారెక్టర్ లో నన్ను చూస్తారు.




# ఆ సీన్ కావడం వల్లే తప్పలేదు

డీజే టిల్లుతో ఒక్కసారిగా స్టార్‌గా మారిన టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. గతేడాది టిల్లు స్క్వేర్‌తో మరో అభిమానులను మెప్పించిన సిద్ధు సినిమాతో అలరించేందుకు రెడీ అయిపోయాడు. సిద్ధు- బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో వస్తోన్న సరికొత్త యాక్షన్ మూవీ జాక్. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో హీరో సిద్ధు మాట్లాడారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అయితే జాక్ ట్రైలర్‌లో ఎక్కువగా బూతు పదాలు ఉపయోగించడంపై సిద్ధును ప్రశ్నించారు. అవును.. బూతులు వాడాం.. కానీ అక్కడ సీన్‌కు తగినట్లుగానే పెట్టాల్సి వచ్చిందని సిద్ధు అన్నారు. ఈ విషయంలో హీరో క్యారెక్టర్‌కు.. ఆ సమయంలో ఎమోషన్‌కి ఆ డైలాగ్స్ పెట్టామని తెలిపారు. పీక్ క్లైమాక్స్ కావడంతో ఆ ఎమోషన్‌కు అది కరెక్ట్ అని అలా చేసినట్లు సిద్ధు వెల్లడించారు. అలాగే మీ మూవీ సెన్సార్ పూర్తయిందా? అని ప్రశ్నించగా.. ఆ విషయం తనకు ఇంకా తెలియదని బదులిచ్చారు. కాగా.. ఈ చిత్రంలో సిద్ధు సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 10న థియేటర్లలో సందడి చేయనుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332